# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలి



2లో...


# కరీంనగర్ వార్త



శుక్రవారం 20, జనవరి 2023 | 16 పేజీలు




## ఉధృతం అవుతున్న మాస్టర్‌ప్లాన్

# మంటలు

రైతులు మాస్టర్‌ప్లాన్‌పై ఆగ్రహం

జగిత్యాల నాలుగు వైపుల కరీంనగర్, నిజామాబాద్, ధర్మపురి, పెద్దపల్లి రోడ్లపై ధర్నా, వంటావార్పు

జగిత్యాల ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్

మంత్రి కొప్పుల ఈశ్వర్ కంటి వెలుగు పర్యటన రద్దు

రైతులకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రైతులను ఇబ్బంది కలిగించేలా ఉన్న మాస్టర్‌ప్లాన్‌ను వెంటనే రద్దు చేయాలని జగిత్యాల ప్రాంతలోని రైతులు వివిధ రూపాలలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి జగిత్యాలను అష్టదిగ్బంధనం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను మహిళా రైతులు ముట్టడించడంతో పాటు సంక్రాంతి ముగ్గులతోనూ, మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని నిరసన తెలిపారు. రోజుకో రకంగా జగిత్యాల చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు నిరసనలు తెలుపుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు కోసం జగిత్యాల అష్టదిగ్బందానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నా నిర్వహించారు. నడిరోడ్డుపై వంట వండుకున్న రైతులు, మహిళలు రోడ్డుపైనే కూర్చుని తిన్నారు. పోలీసులు ఇతర మార్గాల ద్వారా వాహనాలను దారిమళ్లించారు.

### మాస్టర్‌ప్లాన్‌ను పూర్తి స్థాయిలో సవరిస్తాం

- కొత్త డ్రాఫ్ట్ తయారు చేస్తాం - జగిత్యాల పట్టణ శివారు గ్రామాలను మాస్టర్ ప్లాన్ నుండి మినహాయిస్తాం
- ప్రభుత్వ భూముల్లోకి రిక్రియేషన్, పబ్లిక్ సెక్టార్, డంపింగ్, ఇండ్రస్టీయల్ జోన్లను తరలిస్తాం
- రైతులకు నష్టం కలుగకుండా చర్యలు
- ప్రస్తుత మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్‌ను తిరస్కరిస్తున్నాం
- ప్రజా ఆందోళనను, రైతుల ఆవేదనను అర్థం చేసుకున్నాం
- సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



## పెద్దపల్లి పార్లమెంట్‌పై

# గద్దర్ కన్ను?

అంతా అనుకూలంగా జరిగితే బిఆర్ఎస్ నుంచి ఎన్నికల బరిలోకి

కోల్‌బెల్ట్ ఏరియాలో సంచలనాత్మక చర్చ



గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోనే గాకుండా యావత్ భారత విప్లవ పార్టీలలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న ప్రముఖ విప్లవ కారుడు గద్దర్ పార్లమెంట్ రాజకీయాల్లోకి అడుగు పెట్టే యత్నాలు జరుగుతున్నాయన్న వార్తలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇంత కాలంగా నక్సలైట్ల ఉద్యమంలో ఉన్న గద్దర్ 2018లో జరిగిన శాసన సభ ఎన్నికలలో ఎన్నికల వైపు అడుగులు వేసినప్పటికీ ఆ తరువాత అనాసక్తతతో ఉన్నట్లు కనిపించింది. అయితే ఇప్పుడు జరుగుతున్న రాజకీయ పరిణామాలలో గద్దర్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికలల పోటీ చేయాలని ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. 2లో...

# ఆరోగ్యవంతమైన తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు

మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** పేదలకు మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్ 42వ డివిజన్‌లోని అంబేద్కర్ కమ్యూనిటి హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళుర్పించారు.

2లో...



## సుందరగిరి బృహత్ పల్లె ప్రకృతి వనం

# ఎండిపోతుంది

- మొక్కలకు నీళ్ళు పట్టేవారు ఎవరు ? పర్యవేక్షణ ఏదీ ?
- అక్షరాల లక్షలాది రూపాయలు నిరుపయోగమేనా ?

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి (కంకుల బండ) బృహత్ పల్లె ప్రకృతి వనం ఎండిపోతుంది. పట్టించుకునే వారు లేరు, పర్యవేక్షించాల్సిన అధికారులు లేరు, మొక్కలకు నీళ్ళు పోసేవారు లేక, లెక్క లేనన్ని మొక్కలు ఎండిపోతున్నాయి. పథకం, పథక లక్ష్యం గొప్పగా ఉన్నప్పటికి ఆచరణలో నిర్లక్ష్యం చూపడం వలన నీరు కారిపోతుంది. 31000 మొక్కల లక్ష్యానికి గాను 13150 వివిధ రకాల మొక్కల్ని నాటించారు. అనంతరం మొక్కల పోషణ, నాటిన ఖర్చుల పేరుమీద లక్షలాది రూపాయలు వెచ్చించారు. ఇందులో ఈజీఎస్ శాఖతో కలిపి గ్రామపంచాయితీ నిధుల్లో నుండి ఇప్పటి వరకు అయిదు లక్షల పైచిలుకు ఖర్చు చేసినట్లుగా తెలుస్తోంది.



2లో...

## ఉధృతం అవుతున్న మాస్టర్‌ప్లాన్ మంటలు

మొదటి పేజీ తరువాయి...

ప్రయాణికులు సైతం రైతులకు మద్దతు తెలిపారు. జగిత్యాల మున్సిపల్ మాస్టర్‌ప్లాన్ ఇండస్ట్రియల్ జోన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మాస్టర్ ప్లాన్‌లో కలుస్తున్న గ్రామ ప్రజలు రోడ్లపై ఆందోళన చేపట్టారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారులు నాలుగు వైపులా గ్రామస్థులు నిర్బంధం చేసి ఆందోళన చేపట్టారు. అయినప్పటికి మాస్టర్‌ప్లాన్‌పై ఎలాంటి నిర్ణయం రాకపోవడంతో గురువారం జగిత్యాల జిల్లాకు సంబంధించిన ప్రధాన రహదారులైన జగిత్యాల, నిజామబాద్, రోడ్డుపై అంబారిపేట, హుస్నాబాద్, రైతులు జగిత్యాల ధర్మపురి రోడ్డుపై తిప్పన్నపేట రైతులు జగిత్యాల గొలపల్లి రోడ్డుపై తిమ్మాపూర్ మోతె గ్రామస్తులు జగిత్యాల కరీంనగర్‌రోడ్డుపై ధరూర్ నర్సింగాపూర్ గ్రామాల రైతులు ఆయా రోడ్డుపై ధర్నాలు రాస్తారోకోలు, వంటావార్పు నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయని యెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ రాజీనామా చేయాలని, రైతులు, ఆయా గ్రామస్తులు డిమాండ్ చేశారు. నూతన మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో గ్రామస్తులు గ్రామ సభ నిర్వహించి నూతన మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని తీర్మానం చేశారు. జగిత్యాల-ధర్మపురి రహదారిపై తిప్పన్నపేట వద్ద ధర్నా చేస్తున్న రైతులకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. మాస్టర్‌ప్లాన్ రద్దయ్యే



వరకు రైతుల పక్షాన ఉండి పోరాటం చేస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. ఆందోళన విరమించాలని జీవన్‌రెడ్డిని పోలీసులు కోరినా వినిపించుకోకపోవడంతో ఆయనను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో మహిళా రైతులు అడ్డుకోగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాస్టర్ ప్లాన్‌ను మంత్రి కెటిఆర్‌తోని లేదా జిల్లా కలెక్టర్ జి. రవితోని రద్దు చేస్తున్నట్లు ప్రకటించే వరకు ఇలాగే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని పేర్కొన్నారు.

**మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన రద్దు..:** జగిత్యాల జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమంలో గురువారం పాల్గొనేందుకు రానున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రహదారుల నిర్బంధ కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా పర్యటనను రద్దు చేసుకున్నారు.

## మాస్టర్‌ప్లాన్‌ను పూర్తి స్థాయిలో సవరిస్తాం

మొదటి పేజీ తరువాయి...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల మున్సిపల్ సంబంధించి రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌ను పూర్తి స్థాయిలో సవరించి, రైతులకు, ప్రజలకు కొంచమైనా నష్టం లేకుండా చూస్తామని, రాష్ట్ర సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్ విషయంలో కొద్ది రోజులుగా జగిత్యాల పట్టణ శివారులోని రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్‌తో కలిసి గురువారం సాయంత్రం పత్రిక ప్రకటనను జారీ చేశారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికోసం మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్‌ను మున్సిపల్ శాఖ ప్రకటించడంతో పాటు, ప్రజల వద్ద నుండి అభ్యంతరాల స్వీకరణ నిమిత్తం అరవై రోజుల గుడువును నిర్దేశిస్తూ ఉత్వర్వులు జారీ చేసిందన్నారు. మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్‌లో జగిత్యాల శివారులో ఉన్న తిమ్మాపూర్, మోతె, నర్సింగాపూర్, అంబారిపేట, హస్నాబాద్, తిప్పన్నపేట, గ్రామాల్లోని వ్యవసాయ భూములుగా ఉన్న కొన్ని సర్వే నెంబర్లను సైతం చేర్చారన్నారు. మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్‌లో వ్యవసాయ భూముల్లో ఇండస్ట్రియల్, రిక్రియేషన్, పబ్లిక్, సెమీ పబ్లిక్ జోన్లుగా చూపెట్టడంతో ఆయా గ్రామాల రైతులు, భూ యజమానులు ఆందోళనకు గురయ్యారు. రైతుల ఆవేధన అర్థం అయ్యిందని, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి ప్రస్తుతం ప్రకటించిన మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్‌ను పూర్తి స్థాయిలో సవరిస్తామన్నారు. డ్రాఫ్ట్‌లో ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోను, పంట పొలాల సర్వే నెంబర్లలో చూపించిన ఇండస్ట్రియల్, రిక్రియేషన్, సెమీ, పబ్లిక్,





గవర్నమెంట్ జోన్లను తీసివేస్తున్నామన్నారు. ప్రైవేట్ వ్యక్తులు, రైతుల భూముల్లో చూపించిన జోన్లను ప్రభుత్వ భూముల్లోకి మార్చుతామన్నారు. జగిత్యాల మున్సిపాలిటీతో పాటు, శివారు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వం భూములను గుర్తిస్తున్నామన్నారు. ఆ ప్రభుత్వ భూముల్లోకి ఇండస్ట్రియల్, పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్, రిక్రియేషన్ తదితర జోన్లను తరలిస్తామన్నారు. ప్రస్తుతం ప్రకటించిన డ్రాఫ్ట్ ను పూర్తిగా సవరించి, కొత్త డ్రాఫ్ట్‌ను రూపొందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, జగిత్యాలతో పాటు శివారు గ్రామాల రైతులు మాస్టర్‌ప్లాన్ డ్రాఫ్ట్ విషయంలో అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల భూముల్లో ఎలాంటి ఇబ్బందికర జోన్‌లు ఉండవని, రైతులకు కించిత్ ఇబ్బంది కాదని, రైతులు తమ భూమిలో ఒక గుంట భూమిని కూడా నష్టపోకుండా చూసే బాధ్యత తమదేనన్నారు. రైతులు ఆందోళనలను విరమించాలని ఆయన కోరారు.

# సుందరగిరి బృహత్ పల్లె ప్రకృతి వనం ఎండిపోతుంది

మొదటి పేజీ తరువాయి...

ఇంత ఖర్చు అయినప్పటికీ బృహత్ పల్లె ప్రకృతి వనం వద్ద ఎటువంటి అందమైన పచ్చటి దృశ్యాలు కనిపించకపోగా ఎండిపోయిన మొక్కలు వనం అంతా కళావిహీనం అయిన దృశ్యాలు కనబడుతున్నాయి. ప్రభుత్వ ధనం లక్షల్లో ఖర్చు చేసిన అమౌంట్ ఎటు పోయినట్టు, కనపడని అభివృద్ధి ఎవరి కోసం చేసినట్టు అని చిగురుమామిడి మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పార్కుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూములను గుర్తించి, పార్కు ప్రదేశాన్ని బట్టి నిధులు మంజూరు చేసి ఖర్చు అంచనావేసి త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా, మండల అధికారులను ఆదేశిస్తే పర్యవేక్షణ లేక బృహత్ ప్రకృతి వనాలు ఆదిలోనే నత్తనడకన సాగుతున్నాయి. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడేందుకు ప్రకృతి వనాల కోసం ఎంపిక చేస్తే పర్యవేక్షణ లోపంతో, పోషణ లోపంతో వనాలు కళావిహీనాలు అవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు చొరవ




తీసుకుంటే గానీ సుందరగిరి బృహత్ పల్లె ప్రకృతి వనానికి తగిన వన్నె రాదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్‌పై గద్దర్ కన్ను?

మొదటి పేజీ తరువాయి...

అయితే ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేయాలని గద్దర్ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే భారత పార్లమెంట్ నూతన భవనానికి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని గద్దర్ చేసిన ప్రతిపాదనకు సిఎం కెసిఆర్ అసెంబ్లీలో తీర్మాణం చేయడం, అలాగే బుధవారం ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభ సందర్భంగా గద్దర్ కెసిఆర్‌కు అనుకూలంగా ఆయన పార్టీకి సానుకూలంగా మాట్లాడారు. దరిమిలా ఇదంతా గద్దర్ టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తారని, అది కూడా పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి (ఎస్‌సి రిజర్వుడు) పోటీలో ఉంటారని రాజకీయ వర్గాలు భావిస్తున్నారు. బ్యాలెట్ బాక్స్ ద్వారా కాదు బుల్లెట్ ద్వారానే రాజ్యాధికారం సాధించాలనే సిద్ధాంతాన్ని నమ్ముకొని జీవితంలో సుదీర్ఘ కాలం ఆ సిద్ధాంతాలు ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఒక విప్లవ కారుడిగా అనేక ఆటు పోట్లను అనుభవించిన గద్దర్ పార్లమెంట్ రాజకీయాలు, అందులో సింగరేణి కాలరీస్ బొగ్గు బాయిలు విస్తరించి ఉన్న కోల్‌బెల్ట్ ఏరియా కలిగి ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నారన్న ప్రచారం కార్మిక వర్గంలో దారాలహంగా చర్చ జరుగుతుంది. అది కూడా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలున్నాయని వస్తున్న వార్తలు, కార్మిక వర్గంలో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.



## ఆరోగ్యవంతమైన తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...



అనంతరం కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గతంలో 200 రూపాయలు ఉన్న వృద్ధాప్య ఫించన్‌ను రూ. 2 వేలకు పెంచి వృద్ధుల ఆత్మగౌరవాన్నిచ్చిందని అన్నారు. అదే విధంగా పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందించే దిశగా ఆలోచించడం జరుగుతుందని పేర్కొన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ప్రధాన, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల్లో ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేలా బస్తి దవాఖానాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు నాలుగు బస్తీ దవాఖానాలను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దృష్టి లోపంతో ఎవరు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మొదటి విడతలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 5 లక్షల 49 వేల మందికి కంటి పరీక్షలను నిర్వహించి సుమారు 76 వేల మందికి కళ్లద్దాలు, 7800 మందికి అపరేషన్లు చేయడం జరిగిందని తెలిపారు. రెండవ విడత కంటి వెలుగు 100 పని దినాల కార్యక్రమ నిర్వాహణకు ప్రణాళికను రూపొందించుకోవడం జరిగిందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా చూపు మందగించిన వారికి పైసా ఖర్చు లేకుండా కంటి వెలుగు శిబిరాల రూపంలో మీ వద్దకే వచ్చి కంటి పరీక్షలను నిర్వహించడంతో పాటు చూపు మందగించిన వారికి వెంటనే రీడింగ్ కళ్ళద్దాలను, పరీక్షలు పూర్తయిన 5 నిమిషాలలో అందించడం జరుగుతుందని, సమస్య మరి ఎక్కువగా ఉన్నవారికి ప్రిస్క్రైబ్డ్ కళ్ళద్దాలను శిబిరం నుండే అర్డర్ చేసి ఆశా, ఎఎన్ఎంల ద్వారా ఇంటికే పంపించడం జరుగుతుందని తెలిపారు. అపరేషన్ అవసరం ఉన్నవారికి మెరుగైన వైద్యం కొరకు ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ డివిజన్‌లో నిర్వహించిన శిబిరంలో కంటి పరీక్షకు హాజరు కాలేని వారు అధార్ కార్డు సహాయంతో మరోచోట కూడా పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. త్వరలో ఇంటింటి సర్వే ద్వారా పూర్తి వైద్య వివరాలను సేకరించి వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసేలా ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని, దీని ద్వారా అత్యవసర వేళలలో ఈ వివరాల అధారంగా మెరుగైన వైద్య సహాయాన్ని మరింత వేగవంతంగదా అందించగలుగుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చివరగా శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న అవుల విజయ, పోలేచి పోచమ్మలకు రీడింగ్ అద్దాలను మంత్రి అందజేశారు. నగర మేయర్ సునిల్‌రావు మాట్లాడుతూ... రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కరీంనగర్ పట్టణంలోని 60 డివిజన్‌లకు గాను మొదటగా 13 డివిజన్‌లలో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా కంటి చూపు కొరకు ప్రత్యేకంగా కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో 24 టీంలు ఉండగా రెండవ విడతలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా వాటిని 48 టీంలుగా కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్, డిప్యూటి మేయర్ చల్ల స్వరూపరాణి, నగర మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేశం, మున్సిపల్ డిప్యూటి కమిషనరన్ త్రియంబకేశ్వర్‌రావు, కరీంనగర్ జిల్లా ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జువేరియా, జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రత్నమాల, కార్పోరేటర్లు మేచినేని వనజ, కళ్యాణి, గుగ్గిళ్ళ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలి

మొదటి పేజీ తరువాయి...

**వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,రామగిరి, జనవరి19, ప్రభాతవార్త:** వార్త జాతీయ దినపత్రిక 2023సంవత్సర నూతన క్యాలెండర్‌ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ ఆమె కార్యాలయంలో వార్త పెద్దపల్లి జిల్లా చీఫ్‌బ్యూరో గడ్డం రవీందర్‌తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్త దిన పత్రిక సమాజంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుందని కొనియాడారు. అదే విధంగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తూ పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మంథని సీనియర్ వార్త ఆర్సీ సిహెచ్. కొమురోజు చంద్రమౌళి, పెద్దపల్లి జిల్లా ఆర్సీ ఆరెల్లి మల్లేష్, గోదావరిఖని ఆర్సీ నాయిని మధునయ్య, ఓదేల శంకరయ్య, కాల్వశ్రీరాంపూర్ అనంతరెడ్డి, సుల్తానబాద్ యాదగిరి, మంథని రూలర్ రమేష్, రామగిరి శ్రీకాంత్, ఎలిగేడు భాస్కర్ ఆయా మండలాల రిపోర్టర్లులున్నారు.

# కంటి వెలుగే మన ఇంటికి వెలుగు

## - ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్



ముత్తారం, ప్రభాతవార్త.

కంటి వెలుగే... మన ఇంటికి వెలుగు అని, కళ్ల ప్రధానమైనవని భావించి రాష్ట్రంలో కంటి సమస్యలతో బాధ పడుతున్న వారి సమస్యలను పరిష్కరించేందుకు సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. మండలంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శిబిరాల కంటి సమస్యలతో బాధ పడుతున్న వారికి వైద్య సేవలు అందించడంతోపాటు, ఉచితంగా కళ్ల అద్దాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూటి రజిత రఫీ, మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, తహశీల్దార్ కె.వరంధన్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, మండల వైద్యాధికారి అమరేందర్, క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ కె.కుమార్, వైస్ సుదాటి రవీందర్ రవీందర్, ఎంపీవో బైరి వేణు మాదవ్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు అత్తె చంద్ర మళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు, మేడగోని సతీష్ గౌడ్, మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి బేధ సంపత్, మధూకర్, శ్రీనివాస్, అలువోజు రవీందర్ తదితరులున్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -నిమ్మపల్లిలో కంటివెలుగు ప్రారంభించిన ఎంపీపీ

కోనరావుపేట,ప్రభాతవార్త



కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ కోరారు.గురువారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రెండో విడుత కంటి వెలుగులు ఫలాలు ప్రతి ఇంటికి చేరాలన్నారు. ఉచిత పరీక్షలు చేసి, అసరమైనా కంటి అద్దాలను సైతం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేసి ఇచ్చే కంటి అద్దాలను నేరుగా ఇంటికి పంపించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు శిబిరంలో స్థానికులకు ఎలాంటి అసౌకార్యలకు కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదిరే శ్రీనివాస్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఎంపీడీవో రామకృష్ణ,మండల వైద్యాధికారి వేణుమాధవ్,ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

### - ఎంపిపి ఇరుమల్ల రాణి

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎంపిపి ఇరుమల్ల రాణి - సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి సమస్యలతో భాదపడే వారి బాధలు తీర్చేందుకు సిఎం కెసిఆర్ ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని పేర్కొన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరేళ్ళ మహేందర్‌గౌడ్, ఎంపిడివో విజయలక్ష్మీ, ఎంపివో సురేందర్, కార్యదర్శి, వైద్యలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గీతాకార్మికుని ఆర్థిక సాయం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన చెట్టు పై నుంచి పడి గాయలపాలైనా బాధితునికి నగదును అందజేసినట్లు గౌడ సంఘం మండలాధ్యక్షుడు అబ్బసాని శంకర్‌గౌడ్ తెలిపారు.గురువారం గ్రామానికి చెందిన పాలకుర్తి శంకర్‌గౌడ్ అనే గీతాకార్మికుడి ఇటీవల చెట్టు పైనుంచి పడి గాయాలపాలయ్యాడని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించడంతో,వాటిని బాధితునికి అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు తీగల రవీందర్‌గౌడ్, వెంగలి వెంకన్న,ముష్కం అంజూగౌడ్,దొంతరవేణి శ్రీనివాస్‌గౌడ్, పెరుమండ్ల రమేష్‌గౌడ్, ఉపసర్పంచ్ పుంగమ గౌడ్, నర్సయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు ఉన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ స్రవంతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



వృద్ధుల కళ్ళల్లో వెలుతురులు నింపే అందుకే కంటివెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం రెండో విడత ప్రారంభించిందని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జడ్పీవైస్ చైర్మన్ మండిగ రేణుక ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజలు అన్నారు. గురవారం గ్రామపంచాయతీ ఆవరణంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో చికిత్సలు చేయించుకుని ఉచితంగా మందులను కళ్లద్దాలను తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నిస్సి క్రిస్టియన్, ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, ఏఎంఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రెండు వాహనాలు ఢీ

పాలకుర్తి, ప్రభాతవార్త.

బసంతనగర్ పెట్రోల్ బంక్ వద్ద రాజీవ్ రహదారిపై ఉన్నటువంటి మొక్కలకు నీరు పోస్తున్న టోల్ ప్లాజా వాటర్ ట్యాంకర్‌ను ఓ మినీ వ్యాన్ గురువారం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మినీ వ్యాన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. రోజూ వారీలాగే టోల్ ప్లాజా వాటర్ ట్యాంకర్ మొక్కలకు నీరు పోస్తుండగా, వెనుక నుంచి వచ్చినటువంటి మినీ వ్యాన్ అదుపు తప్పి ట్యాంకర్‌ను ఢీకొట్టింది.

# నేరాలు-దారుణాలు

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కలిగేటి కవిత జడ్పీటీసీ సభ్యురాలు మార్కొండ లక్ష్మి కోరారు. గురువారం మండల కేంద్రంలో రామడుగు పిహెచ్ ఆద్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ గోపాల్‌రావుపేట పిహెచ్ పరిధిలోని గుండి గోపాల్‌రావుపేట గ్రామ పంచాయితి కార్యాలయాల్లో ముఖ్య అథితులుగా హజరై కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శరీరంలో కన్ను ఒక ముఖ్యమైన అవయవమని వయోభారంతో కంటి చూపు లోపం వస్తుందని అలాంటి సమయంలో ప్రభుత్వం పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రియదర్శిని, ఎంపిడిఒ ఎన్ఆర్ మల్హోత్రా రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీల, గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న, గుండి సర్పంచ్ మానస, మార్కెట్ కమిటి చైర్మెన్‌మామిడి తిరుపతి, మాజి ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, ఎంపిటిసిలు ఎడవెల్లి మదుసుదన్ రెడ్డి, పిహెచ్‌సి వైద్యులు రమేష్, గ్రీష్మ మెడికల్ సిబ్బంది పంచాయితి కార్యదర్శులు పాల్గోన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రామడుగు ప్రభాతవార్త:



వ్యవసాయ భూమి పైప్‌లైన్ కోసం తెచ్చిన 10 లక్షల అప్పు తీర్చలెమోనని మనోవేదనకు గురైన రైతు ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన మండల పరిధిలోని షానగర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై కె. అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం షానగర్ గ్రామానికి చెందిన మినుకుల సత్తయ్య (57) గ్రామ శివారులో తనకున్న మూడెకరల వ్యవసాయ భూమిలో ఇటీవలే భూమిని చదును చేసి పైపులైను వేసేందుకు సుమారు పది లక్షల రూపాయలు పలువురి వద్ద అప్పుగా తీసుకున్నాడు. గడిచిన ఏడాది సరైన పంట దిగుబడి రాకపోవడంతో అప్పులు తీర్చడానికి కష్టంగా ఉందని తీవ్ర మనోవేదనకు లోనయ్యాడు. ఈ నేపథ్యంలో అప్పులు తీర్చకపోతే గ్రామంలో పరువు పోతుందని కలత చెందిన సత్తయ్య గురువారం వ్యవసాయ బావి దగ్గర ఉదయం వేప చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయినట్లు పేర్కొన్నారు. మృతుని కొడుకు సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవ పంచనామ అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి

సైదాపూర్, ప్రభాతవార్త :

మండలం లోని రాంచంద్రా పూర్ గ్రామంలో రెండవ విడత కంటి



వెలుగు శిబిరాన్ని ఎంపిపి సారబుడ్ల ప్రభా కర్‌రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగా మందులు, శస్త్ర చికిత్సలు, కళ్ళద్దాలను అందజేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగుల సుమలత, తహశీల్దార్ సదానందం, ఎంపిడివో పద్మావతి, కార్యదర్శి అనిల్‌కుమార్, వైద్యులు కృష్ణారావు, రాంప్రసాద్, ఎఎన్ఎం జుబేద, సిబ్బంది సమ్మయ్య, సారయ్య, రాణి, అంజలి, రజిత, లక్ష్మీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షం... " వార్త " నైజం

**- బిఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ప్రణవ్‌బాబు**



హుజూరాబాద్, ప్రభాతవార్త :

ప్రజల పక్షాన నిలబడుతూ, నిరంతరం ప్రజల సమస్యలను వెలికితీస్తూ " వార్త " దినపత్రిక ప్రజల మన్ననలను పొందుతుందని బిఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ప్రణవ్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని సింగాపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో వార్త దిన పత్రిక 2023 నూతన క్యాలెండర్‌ను వార్త ఆర్‌సి టేకుల సాగర్ అధ్వర్యంలో ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తుందని కొనియాడారు. గత 30 సంవత్సరాల నుండి ప్రజల తరుపున వార్త దినపత్రిక అనేక సమస్యలను వెలికితీస్తుందని అన్నారు. పత్రిక విలువలకు ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా నిలబడుతున్న ఏకైక పత్రిక వార్త అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్త హుజూరాబాద్ రూరల్ రిపోర్టర్ గన్ను అశోక్, జర్నలిస్టు బండి సాయికృష్ణ, సింగాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు పాకాల మధుకర్, దొడ్డిపల్లి రాకేష్, మంద సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**- హుజూరాబాద్ రూరల్‌లో...**

మండలంలోని చెల్పూర్ గ్రామంలో యెహోవా నిస్సి పరిశుద్ధ ప్రార్థన మినిస్ట్రీస్ అవరణలో ఫాస్టర్ జెకర్యా గురువారం వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ 2023ను ఆయన అవిష్కరించారు. ఆయన వెంట జాన్‌వెస్లీ, హుజూరాబాద్ రూరల్ రిపోర్టర్ గన్ను అశోక్, క్రైవస్తవ మత బోధకులు తదితరులు పాల్గొన్నారు.

## "వార్త" జాతీయ దినపత్రిక క్యాలేండర్ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రముఖ "వార్త" జాతీయ దినపత్రిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం -2023క్యాలేండర్‌ను కోరుట్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి, స్థానిక రిపోర్టర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం వార్త దినపత్రిక క్యాలేండర్‌ను తహశీల్దార్ రాజేష్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్‌లతో పాటూ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణలు సైతం ఆవిష్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, వార్త కోరుట్ల ఆర్సీ ఇంచార్జీ రాజేంద్రప్రసాద్, రిపోర్టర్లు నాగేశ్వర వరప్రసాద్, ఎనుగంటి రవి, రాచర్ల విజయ్, అశోక్‌కుమార్, రిజ్వాన్‌లతో పాటూ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## కంటివెలుగు క్యాంపులను ప్రారంభించిన ఎంపిపి దేవక్క

రామగిరి, జనవరి19, ప్రభాతవార్త



మండలంలోని సుందిళ్ల, రామయ్యపల్లి గ్రామాల్లో కంటివెలుగు క్యాంపులను ఎంపిపి ఆరేల్లి దేవక్క శుక్రవారం ప్రారంభించారు. వివరా ల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని అన్ని గ్రామా ల్లోని సుందిళ్ల, రామయ్యపల్లి గ్రామాల్లో కంటివెలుగు క్యాంపు లను ఆయా గ్రామాల సర్పంచు లు దాసరి లక్ష్మి, దేవు నూరి రజిత ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేయ్యగా ముఖ్య అతిథుగా హాజరై ఎంపిపి దేవక్క ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రాజకీయ కోణంలో కాకుండా ప్రజల కోణంలో ఆలోచించారన్నారు. అందులో భాగంగానే రెండోవిడత కంటివెలుగు కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందన్నారు. దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొవాలన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ మ్యాదరబోయిన శారధ, ఎంపిడీఓ రమేష్, ఎంపిఓ కాటం భాస్కర్, ఎంపిటీసీలు, కార్యదర్శులు, వైద్యాధికారులు తదితర అధికారులున్నారు.

## జాతీయ ఓపెన్ కరాటే పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థికి రజతం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైని టాట్స్ పాఠశాలకు చెందిన సిరిపురం మనస్విన్ అనే విద్యార్థి ఇటీవల హన్మకొండలో నిర్వహించిన 2వ జాతీయ ఓపెన్ కరాటే పోటీల్లో రజత పతకం సాధించినట్లు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారుర. ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని ఉత్తమంగా ఉండాలని సూచించారు. రజతం సాధించిన విద్యార్థి మనస్విన్‌ను అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలంతా సద్వినియోగ పరుచుకోవాలి

**- కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండవ విడతలో భాగంగా కమాన్‌పూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష వైద్య శిబిరాన్ని గురువారం ఎంపిపి రాచకొండ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ నీలం సరితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామంలో విడతల వారీగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, కంటి సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్, మండల పరిషత్ కో ఆప్సన్ సభ్యులు ఎండి.ఇంతియాజ్, ఎంపిడిఓ విజయ్ కుమార్, మండల వైద్యాధికారి అశోక్ కుమార్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బందితోపాటు తదితరులున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**- సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం**

సైదాపూర్, ప్రభాతవార్త :



మద్యం సేవించి వాహనాలను నడిపిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం హెచ్చరించారు. గురువారం మండలంలోని ఎలాబోతారం గ్రామ శివారులోని డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహన దారులు రోడ్డు భద్రత నియమాలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. వాహనదారులు రిజిస్ట్రేషన్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**కోరుట్ల వార్త**

## బహుజన రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయండి

రామడుగు ప్రభాతవార్త:



బహుజన రాజ్యాధికారం కోసం బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తలపెట్టిన బహుజన రాజ్యాధి కార యాత్రను విజయ వంతం చేయాలని బిఎస్పీ పారీట మండల కన్వీనర్ కల్లెపల్లి తిరుపతి కోరారు. గురువారం మండల కమిటి ఆద్వ ర్యంలో యాత్రపై ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిఎస్పీ మండల కన్వీనర్ కల్లెపల్లి తిరుపతి మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ నిర్వ హిస్తున్న బహుజన రాజ్యాధికార యాత్ర 21వ తేదిన మండలంలో జరుగుతుందని ఇందులో భాగంగా గోపాల్‌రావుపేటలో ప్రారంభమై, లక్ష్మిపూ్, రామడుగు, శ్రీరాములపల్లి, షానగర్, వెదిర, దేశరాజ్‌పల్లి గ్రామాల మీదుగా వెలిచాలలో బారీ యాత్రతో ముగుస్తుందని పేర్కొన్నారు. పేద వర్గాల అభివృద్ధి కోసం కష్టాలు, బాదలు తెలుసుకోవడం వంటివి ఈ యాత్రలో ముఖ్య భాగమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యకోసం తనపదవిని వదిలి ప్రజల మద్యకు వస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండల ప్రజల ఆదరించి, ఆశీర్వదించాలని మండల కన్వీనర్ కల్లెపల్లి తిరుపతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావుపేట సెక్టార్ అద్యక్షులు బండపెల్లి బాపురాజు, రామడుగు సెక్టార్ ప్రధాన కార్యదర్శి నూనె సత్యం, గుండి గ్రామ అద్యక్షులు మచ్చ సంపత్, తదితరులు పాల్గోన్నారు.

## మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో అచీవర్స్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :




కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో అత్యంత ప్రతిభ కనబర్చి టాపర్స్‌గా నిలిచినట్లు పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన మేఘన ప్రదీప్తి, ఐశ్వర్యలు టాపర్స్‌గా నిలిచినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నక్షత్ర, ఆలేఖ్య, అనిరుద్, సాన్వి, శబరిష్, వైష్ణవిలు ప్రతిభ కనబర్చి అవార్డులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి, ఉపాధ్యాయులు అభినందించారు.

## మృతుని కుటుంబ సభ్యులకు వొడితెల ప్రణవ్ పరామర్శ

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



హుజూరాబాద్ పట్టణానికి ప్రతాప అరుణ్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గురువారం బిఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ప్రణవ్‌బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట యూత్ నాయకులు పాకాల మధుకర్‌రెడ్డి, దొడ్డిపల్లి రాకేష్, మంద సాయికృష్ణ ఉన్నారు.

# జగిత్యాల వార్త

## పంట పోలాల సందర్శన

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో వరి పంటను కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవెత్త డి. శ్రీనివాస్ తెగులు మోగిపురుగు సూక్ష్మ పోషక లోపాలు



ఉన్న పంట పొలాలను సందర్శించారు. మొగిలిపురుగు నివారణకు కారటప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు/లీటర్ నీటికి లేదా క్లోరోఫైరిఫాస్ 2.మీలీ/లీటర్ నీటికి లేదా ల్యామడా సైహలోత్రిన్ 1 మీ.ల్లీ/లీటర్ నీటికి లేదా క్లోరోన్త్రరిపోల్ 60 మి.లీ. ఎకరానికి వేపనూనె 5మీ.లీ./లీటర్ నీటికి పిచికారి చేసుకుంటే మోగిపురుగు ఉధృతి తగ్గించవచ్చని అన్నారు. నత్రజని ఎరువుల వాడడం తగ్గించుకోవాలని రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఅగ్రికల్చర్ ఆఫీసర్ చొప్పదండి వి. వంశీకృష్ణ, ఎఇఒ ప్రసన్న కుమార్, రైతులు పాల్గోన్నారు.

## కొలిమికుంటలో కంటివెలుగు


చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరేందర్, ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, డా. అద్నాన్, డా. అభివొద్దిన్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రవి నాయక్, ఎంపిహెచ్ ఉమా మహేశ్వర్, ఐకెపి ఎపిఎం నర్మద, కార్యదర్శి ప్రవళిక, ఎఎన్ఎం సుమలత, వార్డు సభ్యులు సత్తు తిరుపతి, ఆకుల నరేష్, నాయకులు సత్తు నర్సయ్య, కనుకయ్య, రాజు, సిఎ గంగ, పలువురు అధికారులు ప్రజలు పాల్గోన్నారు.

## భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాలల్లో క్రీడా పోటీలు

కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :




ఫిట్ ఇండియా స్పూర్తితో స్థానిక భగత్‌నగర్‌లోని భగవతి, ఆర్విన్‌ట్రీ పాఠశాలల్లో ఫిట్‌ఎక్స్‌పో -2023 పేరుతో ఆటల పోటీలను నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ రమణరావు ఈ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడాస్పూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యతో క్రీడల్లోను విద్యార్థులు రాణించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు వ్యాయామ నృత్యాలు, ఎరోబిక్స్ నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తలిదండ్రులు పాల్గొన్నారు.

## ఓడేడు బ్రిడ్జీ నిర్మాణం పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలి

**- మట్టి రోడ్డు నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలి - అక్రమ వసూళ్లను నిలిపివేయాలి**

**- సిపిఐ మంథని నియోజక వర్గ కార్యదర్శి గౌతం గోవర్ధన్**

ముత్తారం, ప్రభాతవార్త.



ఓడేడు-గర్మిళ్లపల్లి వద్ద రెండు జిల్లాలను కలుపుతూ మానేరు వాగుపై చేపట్టిన బ్రిడ్జీ నిర్మాణం పనులు నిలిచిపోయి ఎనిమిది సంవత్స రాలు అవుతుందని, ఇప్పటికైనా వెంటనే నిర్మాణం పనులను పునర్ ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఐ మంథని నియోజక వర్గ కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాను కలుపుతూ రెండు జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు గత ఎనిమిది సంవత్సరాల క్రితం బ్రిడ్జీ నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగిందని, అప్పటి నుంచి ఇప్పటికీ ఇంకా బ్రిడ్జీ నిర్మాణం పూర్తి కాకపోవడంలో అంతర్యం ఏమిటోనని ప్రశ్నించారు. బ్రిడ్జీ నిర్మాణం పూర్తయితే రెండు జిల్లా ప్రజలకు దూర భారం తగ్గుతుందని, రవాణా సౌకర్యం మెరుగు పడుతుందని అన్నారు. బ్రిడ్జీ నిర్మాణం పూర్తయ్యేంత వరకు మానేరు వాగులో మట్టి రోడ్డు వేసి, దాని బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని, తద్వారా అక్రమ వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో బ్రిడ్జీ వద్ద స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో ఆయుష్మాన్ భారత్‌పై సిఎస్‌సి నిర్వహకులు గసికంటి సోనియ కుమార్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయుష్మాన్ భారత్ నమోదు విదానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, వార్డు సభ్యులు గసికంటి సోనియ కుమార్, దీకొండ సురేష్, గ్రామస్తులు దీకొండ రమేష్, లక్ష్మినర్సయ్య, చంద్రయ్య, గంగయ్య, రాజనర్సు, మల్లయ్య, పోచయ్య, గంగయ్య, గంగవ్వ, తదితరులు పాల్గోన్నారు.

## అంతర్జాతీయ పియానో పోటీలలో పారమిత విద్యార్థికి అవార్డు

కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :



గ్లోరీ ఇంటర్నేషనల్, న్యూయార్క్ వారు ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన పియానో పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థికి అవార్డు అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజయ్ భట్టాచార్జీ తెలిపారు. పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గంధం హర్షవర్థన్ అనే విద్యార్థి అంతర్జాతీయ పాప్ బ్యాండ్ మెరూన్ 5కి చెందిన మెమొరిస్ పాటకు కీబోర్డ్ ప్లే చేసినట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ పియానో పోటీలలో అవార్డు అందుకోవడానికి సహకరించిన మ్యూజిక్ టీచర్ జితుమణి శర్మ, గంధం హర్షవర్థన్‌ను పాఠశాల విద్యా సంస్థల చైర్మన్ ప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనూకర్‌రావు, రస్మిత, ప్రసూన, రాకేష్, ప్రసాద్, వినోద్‌రావు, ప్రొగ్రామ్ హెడ్ గోపి కృష్ణ, సమన్వయ కర్తలు హరిప్రియ, రబీంద్ర పాత్రో, శ్రీలత, లక్ష్మీదిప్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని విఘ్నేశ్వర, దుర్గాభవాని వైన్ షాపులను గురువారం పెద్దపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.తూక్య ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వైన్ షాపుల్లోని మద్యం నిల్వలను పరిశీలించారు. అలాగే అమ్మకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. మద్యం బాటిళ్లల్లోని మద్యం శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో జిల్లా టాస్క్‌ఫోర్స్ సిఐ ఆర్.వినోద్ రాథోడ్, మంథని ఎక్సైజ్ సిఐ గురవయ్య ఉన్నారు.

## గొలపల్లిలో "దళిత కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం"

**పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లోని స్థానిక ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు చిర్ర గంగాధర్, ఈరెళ్ల శంకర్, సత్యనారాయణ, కార్య కర్తలు చిర్ర దిలీప్, తడగొండ విజయ్, శ్రీనివాస్, చెవులమద్ది గంగాధర్, రమేష్, కొమురయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అవాస్తవం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :




కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని ప్రజల అభి మానంతో, మద్దతుతో నాలుగు సార్లు ఏ పార్టీల నుంచి పోటీ లేకుండా బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాలుగు సార్లు గెలిచారాని మరోమారు కూడా గెలుస్తారాని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై, కౌన్సిలర్లపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన వాఖ్యలను ఖండిస్తు పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు దిష్టిబొమ్మను బిఆర్ఎస్(టిఆర్ఎస్) శ్రేణులు గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టికెట్ రావాలనే లక్ష్యం చేసుకుని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కౌన్సిలర్‌లు అవినీతికి పాల్పడుతున్నారాని కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అసత్య ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుంటున్నాడాని ఇట్టి అవినీతి ఆరోపణలు ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే రూ. 7కోట్ల అవినీతి పాల్పడ్డాడాని ఆరోపణ చేయడం తగదని అవినీతికి తావు లేకుండా... నియోజకాభివృద్ధికై ఎమ్మెల్యే కృషి చేస్తున్నాడాని మరోసారి ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్(టిఆర్ఎస్) పార్టీ తరుపున తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, టిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు ఒజ్జల బుచ్చిరెడ్డి, లంక గంగాధర్, పురుషోత్తం, కిషోర్, మన్నెఖాన్, సత్యనారాయణ, హనుమండ్లు, శ్రీనివాస్, జియా, బర్ల రమేష్, శేఖర్, పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## పలు గ్రామాలలో విజిలెన్స్ అధికారి తనిఖీ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఆరవెల్లి, ఐత్‌పల్లి గ్రామాలలో జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య గ్రామంలో పారిశద్యు పనులను, పాఠశాలను, పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉప్పులంచ లక్ష్మన్, జిట్టవేని కొండయ్య, టిపి రాజేశం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## కంటి వైద్య శిభిరాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని 2వ వార్డులో కౌన్సిలర్ మాదూరిశ్రీనివాస్ అద్యక్షతనమున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్యలు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించగా ఈ శిభిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వల్ సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ స్వరూప రెడ్డి, వైద్యాధికారి రమాదేవి, మేనేజర్ డి. ప్రశాంత్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

## రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను పట్టణంలోని 13వ వార్డులోని ఎస్ఆర్ఎస్‌పి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి సమస్య లున్న వారు కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని తగు మందులను తీసుకోవాలని, ఎవరికి అద్దాలు అవసరమో వారికి అద్దాలు అందజేస్తామని తెలిపారు. అలాగే కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడునని పేద, మధ్య తరగతి ప్రజలు ఇట్టి కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి పథకం నిరుపేదలకు అందుబాటులో ఉండేందుకు ప్రతి వార్డులో ఒక సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కంటి డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆర్పీలు అందుబాటులో ఉండి ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్య నారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు, ఆర్పీలు, ఆధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన పథకాలు అనేక రాష్ట్రాలకు స్ఫూర్తినిస్తున్నాయి

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పాలకుర్తి, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్ర మాలు ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిని స్తున్నాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఆయన మండలం లోని బసంతనగర్ వర్కర్స్ క్లబ్, పుట్నూర్‌లో కంటి వెలుగు కార్యక్రమాలను ప్రారంభించారు. కంటి చూపు కోసం ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత భారీ కార్యక్రమాన్ని చేపట్టలేదని, అందుకే నిన్న ఖమ్మం సభలో పాల్గొన్న ఢిల్లీ ముఖ్యమ ంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి మాన్, ఇతర రాష్ట్ర ప్రభుత్వాల నేతలు కంటి వెలుగు కార్యక్రమాలు తమ రాష్ట్రాల్లో ప్రారంభిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. మొదటి విడత కంటే కూడా



రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఒక యజ్ఞంలా చేపట్టిందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి కళ్ల అద్దాలు ఇవ్వడం జరుగుతుందని, నిర్దేశిత తేదీల్లో అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, బసంతనగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లెత్తుల శ్రీనివాస్, పుట్నూర్ సర్పంచ్ పున్నం శారద సాగర్, జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్, వేంనూర్ సర్పంచ్ కోల లత, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్యతోపాటు మండల ప్రత్యేకాధికారి మాధవి, ఎంపిడిఓ లలిత, పంచాయతీ అధికారి షబ్బీర్ పాషాతోపాటు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు ఇంజపురి నవీన్‌తోపాటు బసంతనగర్ కంటి వైద్య అధికారి సతీష్ రెడ్డి, పుట్నూర్ కంటి వైద్య అధికారి సాయి సూర్యతోపాటు పలువురు ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరి సాగుపై జాగ్రత్తలు తీసుకోవాలి జూలపల్లి ఎవో ప్రత్యూష

ఎలిగేడు,ప్రభాతవార్త :



వరిలో కాండం తొలిచే పురుగులు గుడ్ల సముదాయాలను గుడ్ల సముదాయాలను గుర్తించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని జూలపల్లి వ్యవ సాయ అధికారి ప్ర త్యూష అన్నారు. గురువారం వరి వేసఇఒన నాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నారు పీకే వారం రోజుల ముందు ఒక కిలో కార్బొపురాన్ 3 జి గుళికలు 600 గ్రాములు పిప్రో నిల్ 0.3 గుళికలు వేయాలని సూచించారు. 15 రోజుల తర్వాత ఎకరానికి కార్బొపురాన్ 3జి గుళికలు 10 కిలోల కార్పఫ్ హైడ్రోక్లైరైడ్ 4జిఒ కూలికలు లేదా క్లోరోమ్ త్ర నీలి ప్రోల్ మందులను వేసి తమ పంటలను రక్షించుకోవాలని సూచించారు.

## ఆర్థిక సహాయం

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామానికి చెందిన పొన్నం రాము గత కొంత కాలంగా మూత్ర పిండాల వ్యాధితో బాధ పడుతున్నాడు. దీంతో అతని ఆరోగ్యం రోజు రోజుకు క్షీణించడం, అవసరానికి డబ్బులు లేకపోవడంతో గ్రామానికి చెందిన వాట్సప్ మిత్ర బృందం 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో సంపత్, వేల్పుల రాజ్‌కుమార్, మేకల రమేష్ తదితరులున్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన విద్యాధికారి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని కుస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను విద్యాధికారి భీమయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం విధానంను, క్లాస్ రూంలో ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీ లించారు. విద్యార్థులకు చదవడం, రాయడం, చతుర్విద ప్రక్రియలపై ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు షాబాజ్, శృతి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల జనగణన చేపట్టాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.



బిసిల జనగణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ డిమాండ్ చేశారు. బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసిల జనగణన వల్ల అన్ని కులాలకు, వాటి ఉప కులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బిసిల జనాభా అధికంగా ఉన్నందున జనగణన ద్వారా వారికి సముచిత గౌరవం దక్కుతుందని అన్నారు. తెలంగాణ లేబర్ పార్టీ పక్షాన తాను రానున్న సాధారణ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఎన్.రావు, గాజుల రమేష్, కొయ్యడ శివరాం, ఎస్‌కె.భాషా, జక్కం కవితతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రాఘవపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జోనల్ చైర్మెన్ కోట జీవన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ చైర్మెన్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఇంత వరకు 15శిబిరాలు నిర్వహించామని సుమారు 500 మందికి ఆపరేషన్లు నిర్వహించి నేత్ర వైద్య శిబిరాలను ఆపరేషన్లు నిర్వహించి నేత్ర వైద్య శిబిరాలను పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని తెలిపారు. అలాగే చదువు కోసమని విద్యార్థులకు కూడా సేవ చేయడానికి ముందున్నామని సామాజిక చేయడంలో మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ముందుంటుందన తెలిపారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాగా 150మందిని పరీక్షలు చేయగా 40 మందిని ఆపరేషన్‌కై రేకుర్తి హాస్పిటల్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో డా.ప్రభాకర్, క్లబ్ సభ్యులు సిద్దయ్య, రఫీ, రుద్ర రాంప్రసాద్, నత్తి నర్సయ్య, దెశెట్టి నాగేష్, సంజీవ్, సర్పంచ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల హక్కుల సాధన టిబిజికెఎస్‌తోనే సాధ్యం

## - టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం టిబిజికెఎస్‌తోనే సాధ్యమని, ఆర్జీ 2 ఏరియాలో ఒక్కొక్కటిగా కార్మికుల సమస్యలను తమ యూనియన్ పరిష్కరించడం జరుగుతుందని యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ ఆవునూరి రాజేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా ముఖ్య అతిథిగా అయిలి శ్రీనివాస్ హాజరై హెచ్ఒడి రామక్రిష్ణతో కలిసి కార్మికులకు పదోన్నతి పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పది సంవత్సరాలుగా హెచ్ఈఎంఎం మజ్దూర్‌గా యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్స్ రాక జూనియర్స్‌గా మిగిలి పోయారని, టిబిజికెఎస్ వారికి హెచ్ఎం మజ్దూర్, గ్రీజర్ ఆపరేటర్‌గా పదోన్నతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అలాగే 170 మంది అండర్ గ్రౌండ్ కార్మికులకు పారదర్శకంగా సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌గా అవకాశం కల్పించడం జరుగుతుందని, మొదటి దఫగా 100 మంది ఉద్యోగులకు పత్రాలు అందజేయడం జరిగిందని, త్వరలోనే మిగతా కార్మికులకు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్క శ్రీనివాస్, అక్రమ్, జగన్ బాబు, శ్రీను, శ్రీధర్, రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా మహా యజ్ఞం పూజలు


సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని శివభక్త మర్కండేయ స్వామి ఉత్సవాలు గురువారం రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. మహాయజ్ఞంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హాజరయ్యారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ శివభక్తి మర్కండేయ స్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా శివ నగర్, బివైనగర్, సుందరయ్యనగర్, వెంకంపేట, సుభాష్ నగర్, నెహ్రూనగర్ హనుమాన్ దేవాలయలలో మార్కండేయ స్వామి సప్తహ మహాయజ్ఞాలు నిర్వహించ బడుతున్నాయని అన్నారు. పద్మ శాలి కులబాంధువులు ప్రజలు మహాయజ్ఞనంలో పాల్గొని తీర్థ ప్రసాదు స్వీకరించాలని అన్నారు. ఈ నెల 24న సాయంత్రం 4గంటలకు నిర్వహించబోయే శోభా యాత్రలో పద్మశాలి కుల బాంధువులు, ప్రజలందరు పాల్గొని శోభ యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. మహాయజ్ఞం అనంతంరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు దార్నంఅరుణ, అడెపు సౌజన్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, గాజుల బాలయ్య, గెంట్యాల శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్ అడెపు రవీందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు బొల్లి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఇప్పుల్లపల్లి గ్రామంలో గురువారం మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వరి క్షేత్రాలను రైతులతో కలిసి సందర్శించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఆశించిన వరి పొలాలను వారు పరిశీలించారు. కాండం తొలుచు పురుగు సోకిన వరిలో లార్వా కాండం కింది భాగంలో ఆశించడం వల్ల వరి మొగి చనిపోవడం జరుగుతుందని గుర్తించారు. దీని నివారణ కోసం కార్బోఫ్యురాన్ గులికలు 3జి ఎకరాకు పది కిలోలు, క్లోరాంత్రీనిలిప్రోల్ ఎకరానికి 4కిలోలు, లేదా క్లోరో ఫైరిఫాస్ ఒక లీటర్‌కు రెండు ఎంఎల్, కాప్తప్ హైడ్రోక్లోరైడ్ ఒక లీటర్‌కు రెండు గ్రాముల చొప్పన పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈవో మౌనిక, గ్రామ రైతు బంధు కన్వీనర్ ఉప్పు శ్రీనివాస్, రైతులున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి, దోమలకుంట గ్రామాలలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని దినిలో భాగంగానే ప్రజల ఆరోగ్య విషయంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కళ్లను పరీక్ష చేయించుకోవాలన్నారు. కళ్లద్దాలు అవసరమున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి, దోమలకుంట సర్పంచ్‌లు గాజుల రాకేష్, బాలసాని నిహారిక శ్రీనివాస్, వైస్ ఎంపీపీ గాజులు గంగాధర్, ఆరవెల్లి ఎంపిటీసీ సభ్యులు మీసాల గంగారెడ్డి, నందగిరి సింగల్‌విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, వైధ్యాధికారి నరేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ లోన్ల యూనిట్లు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మైనార్టీ లోన్లు యూనిట్లు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజక వర్గ మైనార్టీ నాయకుడు మహ్మద్ అశిక్ పాషా అన్నారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం ముస్లీం మైనార్టీ లను, క్రిస్టియన్ మైనార్టీ లను, సిక్కు మైనార్టీలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తుందని, మానకొండూరు నియోజకవర్గంలో నిరుద్యోగంతో అల్లాడుతూ ఏదైనా వ్యాపారం చేద్దామని అనుకుంటున్నా ఆశావాహుల సంఖ్యను మైనార్టీ లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కరీంనగర్ జిల్లా కింద మానకొండూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలు ఉన్నాయని మానకొండూరు, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల్లో వచ్చిన దరఖాస్తుల సంఖ్య 524, ప్రభుత్వం ప్రకటించిన సంఖ్యకు ఎంతో వ్యత్యాసం ఉండన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో ఆరు మండలాలకు సంబంధించి మండలానికి 3 యూనిట్లు మాత్రమే మంజూరు చేయడం చాలా బాధకరమని అన్నారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా మైనార్టీలకు ఉపాధీ ఉద్యోగ అవకాశాల్లో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. అలాగే నియోజకవర్గ శాసన సభ్యులు, మైనార్టీల తరపున చొరవ తీసుకుని అందరికి లోన్లు వచ్చే విధంగా పాటు పాడాలని లేని యెడల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు దరఖాస్తు చేసుకున్న ప్రతి మైనార్టీ యువకులు ధర్నా నిర్వహిస్తామని నియోజకవర్గ శాసనసభ్యులను కోరుతున్నామని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ సమద్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, మహ్మద్ గౌస్ పాషా పాల్గొన్నారు.




## నేడు కార్మికుల సమావేశం విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పవర్‌లూం కార్మికులకు ప్రభుత్వం వర్కర్ టు ఓనర్ పథకం అర్హుల ఎంపిక సమావేశం పట్టణంలోని పవర్‌లూం కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్ అన్నారు. గురువారం సిఐటియు కార్యాలయంలో నిర్వ హించిన సమావేశంలో ముషం రమేష్ మాట్లాడుతూ కార్మికులకు శ్వాశత ఉపాధి అందించాలని సిఐటియు అధ్వర్యంలో పోరాటాల పలితంగా ప్రభు త్వం వర్కర్‌టుఓనర్ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. పెద్దూరు శివారు గ్రూప్ వర్కర్‌టు ఓనర్ పథకం షెడ్‌ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. జౌళిశాఖ కార్యాలయంలో కార్మిక సంఘల నాయకులతో సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన కార్మికులను ఎంపిక చేయడంలో భద్రవతి సోసైటి స్థలంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికులందరు పాల్గొని విజయవతం చేయాలని అన్నారు. ఈ సమావేంలో జిల్లా అధ్యక్షుడు కొడం రమణ, నాయకులు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంభానికి మండల ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం

పెగడపల్లి - ప్రభాతవార్త :



జనం సాక్షి రిపోర్టర్ బొమ్మెన ఎలీయా గత ఐదు రోజుల క్రితం ఆనారోగ్యకారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం మండల ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రూ.14 వేయిలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బొయినిపల్లి శాంతపు రావు, కాటం సురేంధర్ రెడ్డి, మాచూరి నాగరాజు, కాటం వేణుగోపాల్ రెడ్డి, సిల్ల సుదర్శన్, ఉపులేటి నరేష్ ఉన్నారు.

## నేతకాని మహా అత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిస్కరణ

ఎలిగేడు, ప్రభాతవార్త :



నేతకాని సామాజిక వర్గం మహా ఆత్మీయ సమ్మేళం పోస్టర్ను గురువారం నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లే భూమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమేష్ మాట్లాడుతూ నేతకాని కుల స్థులందరూ ఒకే వేదికపై కలిసి తమకున్న సమస్యలను పంచుకొని పరిష్కారం కోసం ఒక వేదిక ఏర్పాటు కోసమే మహా ఆత్మీయ సమ్మేళనను నిర్వహిస్తున్నామని అని తెలిపారు. ఈ నెల 22న ఎన్టిపిసిలో నిర్వహించే సమ్మేళనానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నం దుర్గయ్య హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దుర్గం నరసయ్య, దుర్గం రాజేష్, ఆర్గనైజర్ ఆర్కే నేతకాని గొల్లె రాజమల్లు, కామెర ప్రకాష్, గొల్లే లక్ష్మణ్, కొత్త మల్లేశం, దుర్గం తతితరులు పాల్గొన్నారు.

# మాఘ అమావాస్య జాతరకు సర్వం సిద్ధం





**- ఆలయానికి లైటింగ్ ఏర్పాటు - జాతర గ్రౌండ్‌కు చదును**
**- గ్రౌండ్‌లో లైటింగ్‌తో పాటు దుకాణాలకు అన్ని ఏర్పాట్లు**
**- ఈ నెల 21న మామిడిపల్లిలో మాగ అమావాస్య జాతర**

**కోనరావుపేట,ప్రభావార్త:** కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 21న నిర్వహించే మాఘఅమావాస్య జాతరకు సర్వం సిద్ధం చేస్తున్నారు. వేములవాడ ప్రముఖ పుణ్యక్షేత్రమైనా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయన అనుబంధ ఆలయమైనా మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయంలో జాతర ఏర్పాట్లు అధికారులు చేశారు. ఆలయానికి లైటింగ్ ఏర్పాటు చేయడంతో జాతర గ్రౌండ్‌ను ట్రాక్టర్, జేసీబీ సహాయంతో చదును చేశారు. అదేవిధంగా గ్రౌండ్‌లో రాత్రి వేళలో హైమాస్ లైట్లు కూడా ఏర్పాటు చేశారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గత వారం రోజుల నుంచి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు ఆలయాధికారులు, ప్రజాప్రతినిధులు చేస్తున్నారు. ఈ జాతరకు సుమారు లక్ష వరకు భక్తులు వస్తారని అధికారులు అంచానా వేస్తున్నారు. ఈ



జాతరలో పాల్గొనేందుకు నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల నుంచి కాకుండా హైదారబాద్,సిద్దిపేట, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. రెండు రోజుల పాటు ఇక్కడే ఉండి వన భోజనాలు చేసుకోని, స్వామి వారిని దర్శనం చేసుకోని భక్తులు తిరుగు ప్రయాణం చేస్తారు. గుట్ట పైనా వేలిసిన శ్రీసీతారామస్వామి భక్తుల కొంగు బంగారంగా బాసిల్లుతున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా భక్తుల ప్రగాఢ విశ్వాసం. వేములవాడ నుంచి 12 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయానికి వేములవాడ, సిరిసిల్ల ఆర్టీసీ డిపోలు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తారు.జాతరకు విచ్చేసే భక్తుల భద్రత కోసం పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లతో పాటు,ప్రత్యేక పార్కింగ్‌ను సిద్ధం చేశారు. జాతరలో పలు దుకాణాల సముదాయం ఏర్పాటు చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు తెలిపారు. జాతర ఏర్పాట్ల పై సర్పంచ్ కొక్కుల భారత, ఉపసర్పంచ్ రాంరెడ్డి సమీక్షించారు.



## రుక్మాపూర్ సైనిక్ పాఠశాలను సందర్శించిన తమిళనాడు ఎమ్మెల్యేలు


**- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధ్యయానం**



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో అత్యున్నత పలితాలను సాదిస్తూ విద్యార్థులకు సైనిక శిక్షణ ఇవ్వడంలో సఫలికృతం అవుతున్న కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాల తమిళనాడు రాష్ట్రానికి చెందిన పలువురు శాసన సభ్యులు సందర్శించారు ఈసందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సైనిక్ పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. లచ్చయ్య, సైనిక పాఠశాల డైరెక్టర్లు వారికి స్వాగతం పలికి రాష్ట్ర ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమ పథకాల అద్యయనంపై పలు విషయాలు వారితో తెలుపగా వారు సంతృప్తిని వ్యక్తం చేసినారు. పాఠశాలలో ఉన్న మౌళిక వసతులు విద్యా బోదించే విధానం పాఠశాలలోని జిమ్ము, అర్చరి, బాక్సింగ్, రెజిలింగ్ తదితర వాటిని చూసి సంతృప్తిని వ్యక్త పరిచారు. మద్యాహ్నా బోజన సమయంలో విద్యార్థులుతో కలిసి బోజనం చేశారు. అనంతరం డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తమిళనాడు ప్రభుత్వ శాసనసభ్యులు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సంక్షేమ పథకాల గురించి శాసన సభ్యులకు పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు శాసనసభ్యులు సింతనల్ సెల్వన్, ఎస్.బాలాజి, డా. సుధన్ తిరుమల కుమార్, నాగమల్లి, వి.పి. కెల్‌వల్యూర్, డా. రిచార్డ్ దేవాదాస్, మునుగురప్పన్, స్టెట్ కో ఆర్డినేటర్ ఎఫ్ఆర్ కుమార్, ఎక్స్‌లెంట్ డైరెక్టర్ సోషల్ వాచ్, డా. వి.ఏ. రమేష్ నాథన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తమిళనాడు జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, పిఎస్ఆర్ శర్మ, ఒఎస్‌డి, పాఠశాల డైరెక్టర్, పి.వి. రవికుమార్, నాగార్జున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

## కర్రపై మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటం






**ధర్మపురి, ప్రభాతవార్త :** టేకు కర్రపై ఓ చిత్రకారుడు మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాన్ని చెక్కి ధర్మపురి పర్యటనలో ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గురువారం అందజేసి అభిమానం చాటుకున్నాడు. జగిత్యాల రూరల్ అయిన సంగంపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల వెంకటేష్ వడ్రంగి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై తనకున్న అభిమానాన్ని చాటేందుకు ఓ టేకు కర్రపై మంత్రి చిత్రపటాన్ని చెక్కాడు. దీనికోసం రెండు రోజులు శ్రమించానని వెంకటేష్ తెలిపాడు. కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించదానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి రాగా వెంకటేష్ తాను కర్రపై చెక్కిన చిత్రపటాన్ని మంత్రికి అందజేశాడు. చిత్రపటాన్ని చూసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ సంతోషం వ్యక్తం చేస్తూ వెంకటేష్‌ను అభినందించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. గురువారం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. జిల్లాలో సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కంటి వెగులు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, శని, ఆదివారాలు, పండుగులు, ప్రభుత్వ సెలవుల్లో క్యాంపుల నిర్వహణ ఉండదని తెలిపారు. మండలంలోని రాఘువాపూర్ గ్రామంలో ఉన్న 4406 మంది జనాభాకు పరీక్షలు నిర్వహించేందుకు జనవరి 19 నుంచి ఫిబ్రవరి 8 వరకు 14 రోజుల పాటు కంటి వెలుగు క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు షెడ్యూల్ ప్రకారం శిబిరాలకు హాజరై ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి మైకెల్ బోస్, ఎంపిడిఓ రాజు, ఎంపీవో సుదర్శన్ తదితరులున్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- సంపూర్ణ అందత్వ నిర్మూలన లక్ష్యంగా కంటి వెలుగు**
**- 18 సంవత్సరాలు నిండిన 4 లక్షల 22 వేల 182 మందికి కంటి పరీక్షలు**
**- దృష్టి లోపలున్న వారికి అవసరాన్ని బట్టి రీడింగ్ గ్లాస్‌లు**
**- షెడ్యూల్ ప్రకారం ఫేజ్‌ల వారీగా అన్ని గ్రామాలు, వార్డులలో శిబిరాలు**
**- ప్రారంబ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తోన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని 38వ వార్డు పిఎస్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో రెండో విడత తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమం వేడుకగా జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు సమితి అద్యక్షులు గద్దం నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు, కంటి వెలుగు కార్యక్రమం అధికారి డాక్టర్ శ్రీరాములు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్ విజయ్ కుమార్, పలువులు కౌన్సిలర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటిచూపు కోసం ఇంతటి భారీ కార్యక్రమం ఇప్పటి వరకు ఎవరు చేపట్టలేదన్నారు. వంద రోజుల పాటు ఈ కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో కొనసాగుతోందన్నారు. జిల్లాలోని 255 గ్రామాలు, సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలోని 67 వార్డులలో మొత్తం 322 హాబిటేషన్‌లలో కంటి వెలుగు కార్యక్రమం కింద ముందస్తు షెడ్యూల్ ప్రకారం పేజ్‌ల వారిగా శిబిరాలు ఏర్పాటు చేసి 18 సంవత్సరాలు పైబడిన 4 లక్షల 22 వేల 182 మందికి కంటి పరీక్షలు చేయడానికి కార్యచరణ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. ఒక్కో కంటి వెలుగు శిబిరంలో ఒక వైద్యాదికారి, ఒక ఆప్తొమెట్రిస్ట్, ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు ఆరోగ్య కార్యకర్తలు, ఒకరు హెల్త్ సూపర్‌వైజర్, ముగ్గురు ఆశా కార్యకర్తలుఉంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 21 కంటి వెలుగు బృందాలు, సిరిసిల్ల పట్టణంలో మూడు,





వేములవాడ పట్టణంలో రెండు బృందాలు పని చేస్తాయని తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం దృష్టిలో లోపాలు ఉంటే అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు అందజేస్తారని తెలిపారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొప్ప కార్యక్రమం కంటి వెలుగని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పని చేసి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. మున్సిపల్ చైర్‌ఫర్సన్ కళా చక్రపాణి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అందత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన గొప్ప కార్యక్రమం కంటి వెలుగు అన్నారు. మున్సిపల్ పరిధిలో కంటి వెలుగు శిబిరాలు సజావుగా సాగేందుకు మున్సిపాలిటీ తరపున అన్ని విదాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు.

# అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం

- కంటి వెలుగు పకడ్బందీగా నిర్వహించాలి
- కంటి వెలుగు కేంద్రాలలో నిర్వహణ సక్రమంగా ఉండాలి
- 2వ విడత కంటి వెలుగు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,అంధత్వ రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైద్యారోగ్య,రెవెన్యూ,పంచాయతీ రాజ్,మున్సిపల్,తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు.గ్రామాల్లో కంటి వెలుగు నిర్వహించడానికి ఒకరోజు ముందే గ్రామంలో చాటింగ్ చేయాలని అందరు పాల్గొనే విధంగా గ్రామ కార్యదర్శి సర్పంచుల ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామప్రజలు కంటి పరీక్షలు చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పట్టణాలలో వార్డుల వారీగా నిర్వహించేటప్పుడు సంబంధిత వార్డు కౌన్సిలర్ వార్డుల ప్రతి ఒక్కరికి తెలయజేసి కంటి పరీక్షలు చేసుకునే విధంగా కాలనీ వాసులను ప్రోత్సహించి పరీక్షలు చేయించాలని అవసరమనుకుంటే కంటి అద్దాలు ఇప్పించే బాధ్యతగా వారే తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రతి వార్డులో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించేటప్పుడు అందరిని బాగా సాములు చేసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్, ఆర్డీవో మాధురి,జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్, వైద్య శాఖ అధికారి శ్రీధర్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి,కౌన్సిలర్ కుసరి అనిల్, కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి అంటే కేసీఆర్‌కు భయం పట్టుకుంది

- బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్



**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ కి బిఎస్‌పి అంటే భయం పట్టుకుందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బహుజన రాజ్యాధికారయాత్రలో భాగంగా గురువారం మల్యాల మండలంలో యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బలవంతపూర్ మీడియాతో మాట్లాడుతూ... సిఎం ఖమ్మం సభలో కాన్షిరాం పేరు ఎత్తారని, అంతేకాకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ ను కేవలం దళిత వర్గాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర రైతులకు రుణమాఫీ చేయకుండా మాస్టర్ ప్లాన్ పేరుతో భూములు గుంజుకోవడం ధనికులకు రైతు బంధు సొమ్ము ఇవ్వడం భూములకు పట్టాలు ఇవ్వకపోవడం కేసీఆర్ వైఫల్యాలని ఇదేనా కేసీఆర్ సర్కార్ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్తున్నా కేసీఆర్ జెన్కో ట్రాన్స్‌కో లో 40 వేల కోట్లు అప్పులు ఎలా ఉన్నాయో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా పేదలపై ఏసిడిల పేరుతో అధిక బిల్లులు వసూలు చేసే దోపిడి పాలన ఈ దేశానికి వద్దన్నారు. చట్టసభల్లో మహిళా 35 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న ప్రభుత్వం 2014 నుండి 18 వరకు కేబినెట్‌లో ఒక్క మహిళా మంత్రిని కూడా అవకాశం ఇవ్వని మహిళా వ్యతిరేకి కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. కొండగట్టు, వేములవాడ వంటి దేవాలయం నిర్లక్ష్యం వహిస్తుందని చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన వారందరికి డబుల్ బెడ్ రూమ్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో వరి పంట ఎక్కువ దిగుబడివస్తున్న తగినన్ని గిడ్డంగులు, పాల ఉత్పత్తి శీతల కేంద్రాలు కూడా లేవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఇంచార్జీ రవీందర్, శేఖర్, నియోజకవర్గం అధ్యక్షులు తిరుపతి, మహిళా రాష్ట్ర కన్వీనర్ శిరీష, స్వరూప, అనూష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రవీణ్ కుమార్....** యాత్రలో భాగంగా బిఎస్‌పి అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# కంటి వెలుగు కార్యక్రమం అద్భుతం : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు





**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ఓ అద్భుత కార్యక్రమమని, కంటి చూపుపై నిర్లక్ష్య వహించకుండా ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరుట్ల ఎమెమ్మెల్యే, బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. కంటి సమస్యలున్నా ప్రతి ఒక్కరి కంటి చూపు సమస్యలను తొలగించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 1వ వార్డులోని జీజీఆర్ గార్డెన్‌లో ఎమెమ్మెల్యే విద్యాసాగర్‌రావు 2వ వార్డులో బస్తీ దవాఖానలో మున్సిపాల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, 8వ వార్డులోని నలంద హైస్కూల్‌లో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమెమ్మెల్యే మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమన్నారు. మనిషికి అత్యంత ముఖ్యమైన అవయవం కంటి చూపు, ఆ కంటి చూపుపై ఎంతో మంది నిర్లక్ష్యం వహించడంతో దృష్టిలోపంతో బాధపడుతున్నారన్నారు. అలాంటి వారి కోసం ప్రజల వద్దకే వెళ్లి కంటి పరీక్షలు చేయించి,వారికి కంటి అద్దాలను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూనుకుందన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్‌కుమార్, తహశీల్దార్ రాజేష్, కమీషనర్ ఎండి.అయాజ్, డిప్యూటీ డీఈ అభినయ్, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, కౌన్సిలర్లు సంగ మాలతి, రేష్మపర్వీన్, లోకిని వెంకిలతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ఉద్యోగులు సింగరేణి పురోభివృద్ధికి మరింత పాటు పడాలి

- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ - 8 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో నూతనంగా చేరబోతున్న ఉద్యోగులు కంపెనీ పురోభివృద్ధికి మరింత పాటు పడాలని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. ఆర్జీ 2 పరిధిలో చనిపోయిన, మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద 8 మంది మాజీ ఉద్యోగుల వారసులకు యాజమాన్యం నుంచి కారుణ్య నియామకపు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు జిఎం కార్యాలయం ఆవరణలో గురువారం జిఎం ఎ.మనోహర్ కారుణ్య నియామకపు ఉత్తర్వులను డిపెండెంట్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరికి ఆర్జీ 2 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ ఉద్యోగానికే విపరీతమైన కాంపిటేషన్ ఉన్న ప్రస్తుత తరుణంలో సింరగేణిలో ఉద్యోగం ఓ వరం అని అన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరే వారు గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో, రక్షణతో కూడా పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి వంశీధర్ తదితరులున్నారు.

## పరిసర, ప్రభావిత గ్రామాల సంక్షేమం, అభివృద్ధికి సింగరేణి కృషి

- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ - వీర్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పరిసర, ప్రభావిత గ్రామాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సింగరేణి కృషి చేస్తుందని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. రేమేడియేషన్ మేజర్స్ కింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా గురువారం వీర్లపల్లి గ్రామంలో సింగరేణి ఆర్జీ 2 యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 146 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, మెడికల్ సూపరింటెండెంట డాక్టర్ మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులో సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో చేపట్టనున్న 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిఎం కల్వల నారాయణ స్థానిక జిఎం కార్యాలయంలో సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి గోదావరిఖని పట్టణంలోని స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌తో, టీచర్లతో కూడా జిఎం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, సిఎంఓఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, 11 గ్రూప్ ఏజంట్స్ చిలుక శ్రీనివాస్, బానోతు సైదులు, ఓసిపి 5 ప్రాజెక్ట్ అధికారి కె.చంద్రశేఖర్, ఇతర అధికారులు ఆంజనేయులు, ప్రభాకర్, బాలసుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అభిలాష్, వీరారెడ్డి, సలీం, బంగారు సారంగపాణి, శ్రావణ్, నరేన్ చక్రవర్తి తదితరులున్నారు.



# సర్వేంద్రియాణాం నయనం ప్రధానం

- కంటి వెలుగు లాంటి కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదు

- ఎంపీపీ జనగామ శరత్‌రావు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని పెద్దలు ఊరికే చెప్పలేదని కంటి వెలుగు లాంటి కార్యక్రమం ప్రపంచంలోనే ఎక్కడా లేదని ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్‌రావు కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా అన్నారు. రాత్రి వేళల్లో కొద్దిసేపు కరెంట్ లేకపోతేనే చీకటిని తట్టుకోలేకపోతామని అలాంటిది మనిషికి శాశ్వతంగా కంటిచూపు పోయినా, చూపు మందగించినా మనిషి జీవితంలో పడే ఇబ్బందులు అన్నీ ఇన్ని కావని నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనుషులు కళ్ళ గురించి పట్టించుకోకపోవడంతో 40 సంవత్సరాల పైబడిన వారికి ఏదో రకమైన కంటి సమస్యలు ఎదురవుతున్నాయని , చిన్న పిల్లల్లో కూడా కంటి సమస్యలు పెరిగిపోతున్నాయని గుర్తించిన పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా చిన్న నుంచి మొదలు కొని పండు ముదుసలి వరకు కంటి పరీక్షలు చేయించాలనే సదుద్దేశంతో మొదలు పెట్టిందే ఈ కంటి వెలుగు కార్యక్రమం అన్నారు. ప్రస్తుతం మండలంలో ముస్తాబాద్, గూడెం గ్రామాలలో రెండు సెంటర్లు ప్రారంభించామని వంద రోజుల్లోగా ప్రతి గ్రామంలో ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించే దిశగా ముందుకు వెళ్తున్నామని అందుకు తగ్గ ప్రణాళికలు అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి వ్యక్తికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి అద్దాలు, మందులు ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తుంది, తదుపరి ఎంతమందికి ఆపరేషన్ అవసరం పడు తుందనేది గుర్తించి భవిష్యత్తులో ప్రణాళిక రూపొందించి అందుకు అనుగుణంగా ముందుకు వెళ్లడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడు తుంది కావున ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి చూపును పరీక్షించుకోవాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు ప్రజలను కోరారు.

# కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరం



**చందుర్తి, ప్రభాతవార్త :** నిరుపేదల కళ్ళల్లో కంటి వెలుగు కార్యక్రమం వెలుగులు నింపుతుందని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పీటీసీ నాగం కుమార్‌లు అన్నారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులందరికీ ఉచిత కంటి అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. చందుర్తి మండలంలో నెలరోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మార్కెట్ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, ఎంపిటిసి పులి రేణుక సత్యం, తహసీల్దార్ మజీద్, ఎంపిడివో రవీందర్, వైద్య అధికారి సంపత్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేత



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీలకు మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.5 లక్షల 54 వేల రూపాయల ఉపకార వేతనాల చెక్కులను గురువారం అందజేశారు. పదో తరగతిలో వచ్చి గ్రేడ్ల విధానంగా ఆన్‌లైన్‌లో మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్టుకు దరఖాస్తు చేసుకున్న వారికి మెరిట్ ఆధారంగా ఒక్కొక్కరికి ఎనిమిది వేల నుండి పదివేల రూపాయల వరకు ఉపకార వేతనాన్ని అందజేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీలు 68 మంది ఎంపిక కాగా వారికి 5 లక్షల 54 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, మలబార్ గోల్డ్ కరీంనగర్ స్టోర్ ఇంచార్జి మొహమ్మద్ షరీఫ్, విక్కీ, శ్రీనివాస్, అధ్యాపకులు అంజయ్య, మహేందర్‌రెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని చీకోడు గ్రామానికి చెందిన నిరుపేదలు అనారోగ్యంతో ఆసుపత్రి పాలై ఖర్చులపాలు కాగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అర్జీ పెట్టుకోగా మూడు నిరుపేద కుటుంబాలకు లింగాల లక్ష్మి 60000 రూపాయలు, పడిగే శ్రీను 20000 రూపాయలు, రాజవ్వ 15000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా బిఆరఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బనుక నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కేసీఆర్, కేటీఆర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గున్నాల నాగరాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ కొప్పుల లక్ష్మణ్, గున్నాల రాజుగౌడ్, కోటగిరి దేవేందర్, కరెడ్ల యాదగిరిరెడ్డి, దేవేందర్, తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న హుండీ ఆదాయం కోటి 35 లక్షలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా 1 కోటి 35 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 21 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా ఒక కోటి 35 లక్షల 31 వేల 547 రూపాయల నగదు, బంగారం 102 గ్రాముల 100 మిల్లీ గ్రాములు, వెండి 11 కిలోల 200 గ్రాములు సమకూరినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్, ఏఈవోలు సంకెపల్లి హరికిషన్, జయకుమారి, బ్రహ్మన్నవారి శ్రీనివాస్, ప్రతాప నవీన్, ఆలయ తదితర సిబ్బంది, శ్రీరాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని 10, 20వ వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు కంటి సమస్యతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేక సృష్టిని చూడలేకపోతున్నారని, చీకటి నిండిన కళ్ళల్లో వెలుగులు నింపాలని ప్రజలు ఎవరూ అంధత్వ లోపంతో ఉండకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ సృష్టిని చూసే భాగ్యాన్ని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా తీసుకురావడం జరిగిందన్నారు. ఐదు రోజుల పాటు 10, 20వ వార్డులలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో వార్డులలో వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్ సిరిగిరి చందు, వైద్య సిబ్బంది, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిఎల్ఆర్‌పిలు పాల్గొన్నారు.

## గిరిజనులకు వరం సీఎంఆర్ఎఫ్



**రుద్రంగి, ప్రభాతవార్త :** గిరిజనులకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, సర్పంచ్ గుగులోత్ మలిబాయ్ అన్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి సహకారంతో రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన, 2,14000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు గురువారం అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నరేష్, మాజీ వైస్ ఎంపీపీ రాజారాం, ఉపసర్పంచ్ రాందాస్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్‌రెడ్డి



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బావండ్ల తులసమ్మ భర్త బుచ్చయ్య అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. మనోహర్‌రెడ్డి వెంట వేములవాడ కౌన్సిలర్ నీలం శేఖర్, నాయకులు అంబిరి నరేష్, ఇస్మాయిల్, సోమినేని బాలు, కిషన్‌రెడ్డి, వెంగళ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అంధత్వ నిర్మూలన కోసం అందరూ కృషిచేయాలి

- జడ్పిటిసి గుండం నర్సయ్య

**ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అంధత్వ నిర్మూలన కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేసి అంధత్వాన్ని నిర్మూలించాలని జడ్పిటిసి గుండం నర్సయ్య అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గాండ్ల సుమతి, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు పాదుల్ హుస్సేన్, ఎంపీడీవో రమాదేవి, మండల వైద్యాధికారి బత్తుల గీతాంజలి, గూడెం గ్రామంలో ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ శాడ శ్రీనివాస్, ఎంపీటీసీ బొప్పా శ్రీధర్, మాజీ సెస్ డైరెక్టర్లు విజయ రామారావు, కొమ్ము బాలయ్య, ఏఎంసీ డైరెక్టర్ పర్శరాములు, పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, పలువురు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

**-- కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**-- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ....ప్రతి వార్డులలో గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. సిఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని అన్నారు. కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సిఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. మొదటి కంటి వెలుగు కార్యక్రమం చాలా విజయవంతం అయిందన్నారు. పట్టణంలోని ఉన్న ప్రతి ఒక్కరికి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డె మమత, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, పొల్నేని సత్యనారాయణ రావు, తహశీల్దార్ బండి రాజేశ్వరి, కమీషనర్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సన జవేరియా, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంధ్యారాణి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సాజిద్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్, పంజాల ప్రతాప్ గౌడ్, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**-- నిజాలను నిర్భయంగా రాస్తున్న వార్త...**
**-- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నది వార్త ప్రతిక**
**-- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



సమాజ స్థితిగతులను అధ్యయనం చేసి సమస్యలను వెలికి తీసి నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ, అవినీతిపై సమర శంఖం పూరిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్త పత్రిక పనిచేస్తున్నదని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలో వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావులు మాట్లాడుతూ..... సమాజంలోని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త పత్రిక పనిచేస్తుందని నిజాలను నిర్భయంగా రాస్తూ ఎక్కువ ప్రజాదరణ పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డె మమత, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మండల తహశీల్దార్ బండి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్లు పాతకాల రమేష్, దేశిని రాధ సదానందం, పొనగంటి విజయలక్ష్మి, మల్లయ్య, పొనగంటి సారంగం, మద్ది లావణ్య సంపత్, దెయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు మొలుగూరి దీలీప్, భోగం వెంకటేష్, పర్లపల్లి రమేష్, జమ్మికుంట వార్త ఆర్సి ఇంచార్జీ బొనగాని యాదగిరి, వార్త రూరల్ విలేకరి పెరమాండ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*మల్యాల, ప్రభాత వార్త:*

దేశంలో ఎక్కడా లేని విధంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్యాల జడ్పిటిసి రామ్మోహన్ రావు ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, సర్పంచ్ సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని మేడంపల్లి, గొర్రె గుండం గ్రామాలలో కంటి పరీక్ష కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, ఎంపిడివో శైలజ, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్‌లు మహేశ్వరి, సుంకె లచ్చన్న, ఉప సర్పంచ్ అన్నపు తిరుపతి, వైద్యాధికారి రవిశంకర్ లు పాల్గొన్నారు.

## ప్రజల కంటికి వెలుగునిద్దాం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజల ఇబ్బందులు తొలగించేందుకే సిఎం కేసీఆర్ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపిపి కేతిరెడ్డి వనతి, జడ్పిటిసి సీఈవో ప్రియాంక కర్ణన్ అన్నారు. తిమ్మాపూర్ పిహెచ్‌సిలో, రామకృష్ణ కాలనీలో నిర్వహించే కంటి వెలుగు వైద్య శిబిరాలను గురువారం ప్రారంభిచారు. శిబిరాలను 18 ఏండ్లు నిండిన అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు వైద్య ఆరోగ్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, విఏవోలు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శిబిరాలకు ప్రజలు ఎక్కువగా వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జయశంకర్, వైస్ ఎంపిపి వీరారెడ్డి, సర్పంచులు దుంద్ర నీలమ్మ అంజయ్య, మీసాల అంజయ్య, ఎంపిటిసిలు మమత, సుజాత, పద్మ, ఎంపిడివో రవీందర్ రెడ్డి, ఎంపివో కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, కంటి వెలుగు డాక్టర్ రవళి, ప్రియాంక, పంచాయతీ కార్యదర్శులు మహేందర్ రావు, పద్మ, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రెండవ విడత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా



ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్ అన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం గురువారం వావిలాల గ్రామంలో ఎంపిపి దొడ్డె మమత ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్ హాజరై మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. కంటి సమస్యలు ఉన్నట్లయితే అద్దాలు అవసరం ఉన్నవారికి ఉచితంగా ఇస్తారని, శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న వారికి చేస్తారని తెలిపారు. అదే విధంగా భారతదేశంలో ఎక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలోనే మన సిఎం ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, గ్రామ సర్పంచ్ జక్కెన శ్రీలత సత్యం, ఎంపిటిసి మర్రి మల్లేశం, ఎంపిడివో కల్పన, ప్రత్యేక అధికారి నవీన్ కుమార్, ఎంపివో సతీష్ కుమార్, వైద్యాధికారి సైనా, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు 25 స్టాపర్స్ అందజేత

*కోనరావుపేట,ప్రభాతవార్త*




కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు 25 స్టాపర్స్‌ను కరీంనగర్ డెయిరీ చైరన్మన్ రాజేశ్వరరావు అందజేసినట్లు ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా మండలానికి రూ.5 లక్షల విలువగల స్టాపర్స్‌ను రాజేశ్వరరావు విరాళంగా అందజేశారన్నారు. ఇక్కడ మల్కపేట డెయిరీ ఇంచార్జీ ఎల్లయ్యగౌడ్, కానిస్టేబుల్ నాగరాజులు ఉన్నారు.

## వెంకట్రావుపేటలో పోస్టల్ స్కీం పై అవగహన

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో పోస్టల్ స్కీంల పై అవగహన కల్పించినట్లు సర్పంచ్ మంతెన సంతోష్ తెలిపారు. గురువారం గ్రామంలో పోస్టల్ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన అవగన సదస్సును ఆయన ప్రారంభించి, మాట్లాడారు. పోస్టల్ శాఖ గ్రామాల ప్రజల ముగింటా పలు సేవలను నిలిపిందన్నారు. దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింటికి అన్ని రకాల పూర్తి సేవలందించేందుకు పోస్టల్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. అనంతరం పోస్టల్ శాఖలో వినియోగించుకునే సేవల పై కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోస్టల్ అధికారి దయానంద్, రావుల భూంరెడ్డి, ఏబీపీఎంలు, స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



మండలంలోని మన్నెంపల్లి నుంచి ఇందిరానగర్ వెళ్ళే రోడ్డు ఇటీవల వర్షాలకు గుంతలమయమైంది. దీంతో రెండు గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మత్తులకు నిధులు మంజూరు చేశారు. దీంతో మరమ్మత్తు పనులను సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన్నెంపల్లి గ్రామస్థుల సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యే చొరవతో రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## పేదలకు వరం కళ్యాణ లక్ష్మి పథకం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ 6వ వార్డుకు చెందిన ఎండి. ఆలీమా – దాన సాహెబ్ కి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కును ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. అదే విధంగా జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలలో లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, తహశీల్దార్ బండి రాజేశ్వరి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాపిడ్ యాక్షన్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**- జిల్లా ఎస్పీ**

**డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు తమ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ముందుగా యాక్షన్ బలగాలతో సమావేశమై కార్యాచరణ ప్రకటించారు. అనంతరం హైదరాబాద్ 91వ రాపిడ్ యాక్షన్, బెటాలియన్ 80 మంది బలగాలు, జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు ఎస్పీ పరిపాలన శ్రీనివాసరావు, పట్టణ డీఎస్పీ వి ఉమేందర్, ఆర్ఏఎఫ్ డీఎస్పీ శశాంక్ కలిసి ర్యాలీని ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ నుంచి ప్రారంభించారు. ర్యాలీ వినాయకచౌక్, మసూద్‌చౌక్, ఖానాపూర్, బొక్కలగూడ, మసీద్, హనుమాన్ మందిరం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల మీదుగా కొనసాగి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ముగిసింది. ఖానాపూర్, బొక్కలగూడ కాలనీలో ర్యాలీగా వస్తున్న కేంద్ర బలగాలను స్థానికులు పూలను జల్లి అభినందించారు. ఆర్ఏఎఫ్ శిక్షణలో భాగంగా ఈ ర్యాలీ వారం రోజుల పాటు ఆదిలాబాద్ జిల్లాలోని పలు మండలాలలో నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎస్ శ్రీనివాస్‌రావు, ఆదిలాబాద్ పట్టణ డీఎస్పీ వి



ఉమేందర్, ఆర్ఏఎఫ్‌డీ ఎస్‌పీ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండలంలోని కనుగుట్ట గ్రామంలో మాజీ సర్పంచ్ రాజేందర్ రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. ఈవిషయం తెలుసుకున్న జడ్పీటీసీ అనిల్ జాదవ్ ఆయన స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు తిరుమల్‌గౌడ్, పందు సర్పంచ్ రమేశ్, గణేష్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ

**ఉట్నూర్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని షాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రాథోడ్ చారులత, వైస్ ఎంపీపీ దావలే బాలాజీ, ఎంపీడీఓ తిరుమల సర్పంచ్ మల్లిక, ఉప సర్పంచ్ కేశవ్, వైద్య సిబ్బంది రాథోడ్ సందీప్ కుమార్, సామాజిక కార్యకర్తలు అలేటి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆస్పత్రిని ప్రారంభించిన జడ్పీటీసీ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రభు త్వం రోగుల పడకల కోసం నూతనంగా నిర్మిoచిన ఆస్పత్రిని గురువారం జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్‌లు ప్రారంభించారు. అంతేకాకుండా కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈకార్యక్రమం 100 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, మొదటిరోజు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ సమద్, ఎంపీఓ శోభన, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, డాక్టర్ సద్దాం, సూపర్‌వైజర్ రామ్ నరేష్, హెచ్ఈఓ హరికుమార్‌గౌడ్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం వృద్ధుల కోసం కంటి చూపుతో బాధ పడుతున్న వారి దృష్టిలో పెట్టుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజల ముందుకు మరోసారి తీసుకు రావడం జరిగింది. మండలంలోని ఖోడద్, ఉండం గ్రామాలల్లో మండల అధికారులు ప్రారంభించారు. ఈకేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. దృష్టిలోపమున్న వారు కంటి వెలుగు కేంద్రానికి వెళ్లి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రజలను ఆడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆనంద్, పొచ్చుబాయి, నర్సిములు, డీఆర్‌డీఏ పీడీ కిషన్, వైద్యాధికారి హరీశ్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ రామాకాంత్, ఉండం ఉప సర్పంచ్ పంచాయతీ సెక్రటరీలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్నిప్రారంభించిన ఎంపీపీ



**జైనథ్, ప్రభాతవార్త:**

మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టినటువంటి నిరుపేదల కంటి చూపు కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, సర్పంచ్ దుమాల దేవన్న, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, ఏడీఏ పుల్లయ్య, అధ్యక్షతన జరిగింది. ధర్మశాల ప్రాంగణంలో రిబ్బన్ కట్ చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, ఏడీఏ పుల్లయ్య, గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, దేవాదాయ శాఖ చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి, పీఏపీఎస్ డైరెక్టర్ ఆడెల్లు, అధికారులు ఎంపీడీఓ గజానన్, ఎస్సై పెర్సిన్ బిట్ల, ఎంపీఓ వెంకటరాజు, డాక్టర్ నైనతా, సూపర్‌వైజర్ వేణు, సుశీల, ఇతర ఆశా వర్కర్లు అంగన్‌వాడీ టీచరుల ఆయా గ్రామాల పాల్గొన్నారు.

## రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర



మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి గురువారం ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాహ్యప్రపంచాన్ని చూడడానికి మన శరీరంలో ముఖ్యమైన అవయవం కన్ను అని సంపూర్ణ అంధత్వ నిర్మూలనకై దేశంలో ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో పేద ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని పూర్తి ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని ఆమె అన్నారు. కంటి సమస్యలు ఉన్న వారికి ముందుగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లజోడు ఆపరేషన్ లాంటివి ఉచితంగా కంటి వెలుగు ద్వారా నిర్వహించడం పేదల పాలిట గొప్ప వరమని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, జడ్పీటీసీ అర్క పుష్పలత, ఎంపీడీఓ పుష్పలత, సర్పంచ్ కోరేంగా గాందారి సుంకట్‌రావ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి, ఎంపీటీసీ స్వర్ణలత, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అంజద్, డాక్టర్లు శ్రీకాంత్, గణేష్, పంచాయతీ సెక్రటరీ సంజీవ్‌రావ్, హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాస్ , వైద్య సిబ్బంది బలరాం, లక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## వాగ్ధారి గ్రామ మందిరంలో చోరీ

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండలంలోని వాగ్ధారి గ్రామంలో శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జగదంబదేవి మందిరాలు నిర్మించబడ్డాయి. ఇందులో ఉన్న దేవి విగ్రహాలపై అలంకరించి ఉన్న వెండి బంగారం గొలుసులను బుధవారం రాత్రి వేళ ఎవరులేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మందిరపు గేటు తాళం పగలగొట్టి మందిరంలోకి చొరబడ్డారు. వెండి, బంగారం, ఆభవరణాలు దొంగిలించినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మండలంలోని ఖోడద్, ఉండం గ్రామాల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఆర్‌డీఏ పీడీ కిషన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఖోడద్ సర్పంచ్ ఆనంద్, ఉండం సర్పంచ్ పొచ్చుబాయి నర్సిములు, ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీటీసీ గోదావరి కమలాకర్, సుష్మిత రమేశ్‌రెడ్డి, వెంకన్న, డాక్టర్ హరీశ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కిరణ్, కన్వీనర్ వెంకటేష్ పాల్గొన్నారు.



## రెండవ విడవ కంటి వెలుగు ప్రారంభం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 2వ విడుత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున 1వ వార్డు తారకరామ కాలనీలోని డివినిటీ పాఠశాల నందు మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ రామకృష్ణపూర్ మున్సిపాలిటీచే ప్రారంభోత్సవ కార్యక్రము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాహుల్ జిల్లా అదనపు పాలనాధికారి(స్థానిక సంస్థలు) మంచిర్యాల పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి బృహత్తరముగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమము ద్వారా ప్రజలందరు కుడా వారికి కంటి చూపు సమస్యలను పరిష్కరించుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట నారాయణ మున్సిపల్ కమీషనర్, అర్రం విద్యాసాగర్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ మానస, ఎంబిబిఎస్ యు.పి.హెచ్.సి మందమర్రి డాక్టర్ శ్యామల పాటిల్, క్యాంప్ మెడికల్ ఆఫీసర్, నాగరాజు మున్సిపాలిటి మేనేజర్, అప్థోమెట్రిస్, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆర్‌పిలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### -శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి.సంజీవ రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై గురువారం జనరల్ మేనేజర్ అన్ని విభాగల అధిపతులతో జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు ప్రగతి స్టేడియంను సందర్శించి చేపట్టాల్సిన పనులు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రగతి స్టేడీయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్ నిర్వహించాలని వేడుకల సందర్భంగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్‌వోటు జీఎం త్యాగరాజు, డిజియం (పర్సనల్) పి.అరవింద రావు, డిజియం(సివిల్) జి. శివరావు, డిజియం (ఏరియా వర్క్ షాప్) చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ వి. పురుషోత్తమ రెడ్డి, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్, సీనియర్ పీవోలు పి.కాంతరావు, వి.దేవేందర్ రెడ్డి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై కేంద్ర బిజెపి పెద్దలను ఒప్పించండి

పెంబి, ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్ మాదిగ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవిని కలిసి విజ్ఞప్తిచేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శనిగారపు కమలాకర్ మాట్లాడుతూ పండిత్ దీన్‌దయాల్ అంత్యోదయ స్ఫూర్తితో ఎదిగిన బీజేపీ మొదటి నుంచి ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటానికి మద్దతుఇస్తూ వస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజులలో వర్గీకరణ చేస్తామని మాదిగలకు హామీనిచ్చినప్పటికీ బిజెపి పార్టీ 8 సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణపై మాదిగలకు న్యాయం చేయడం లేదన్నారు. మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి బిక్కి మురళీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మునుగురి ప్రణీత్, నాయకులు నీరటి ప్రవీణ్‌కుమార్, జన్నారపు ప్రవీణ్, కళ్యాణ్ మాదిగ, బద్రి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్



ఖానాపూర్, ప్రభాతవార్త :

కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖానాపూర్ పట్టణంలోని గాంధీనగర్ ఒకటవ వార్డులో ఉచిత కంటి వెలుగు వైద్య శిభిరాన్ని గురువారం ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, అడిషినల్ కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలోని ఒకటవ వార్డులో ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఈ చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వృద్దులు ఈ శిభిరాలకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈరోజు నుంచి 5వ నెల 3వ తేది వరకు కంటివైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అబ్దుల్ ఖలీల్, 1వ వార్డు కౌన్సిలర్ కావలి సంతోష్, కుర్మ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ చిక్యాల రత్నాకర్‌రావు, ఎంఆర్‌వో రాజమోహన్, మున్సిపాలిటి అధికారులు, సిబ్బంది, మాజీ జడ్పిటిసి రాజగంగన్న, మార్కెట్ కమిటి డైరెక్టర్ మెహరాజ్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆశా వర్కర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో ప్రజలకు కంటి సమస్యలు దూరం

### -జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడత ద్వారా ప్రజలకు కంటి సమస్యలు దూరం అవుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జడ్పిటిసి చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు 2వ వడిత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 26 కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, శిబిరాలకు కంటి పరీక్షల కోసం వచ్చే ప్రజలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తల్తెత్తకుండా త్రాగునీరు, షామియానా ఇతరాత్ర పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శిబిరానికి పరీక్షలకు వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి మందులు, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణి చేశారు. శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్‌నాయక్, డీఎస్పి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, మండల ప్రజా పరిషత్ అధికారి మల్లికార్జున్, ఫాక్స్ చైర్మన్ అలిబిన్ అహ్మద్, వైద్యాధికారి సత్యనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ , వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని బారెగూడ గ్రామంలో గురువారం సిర్పూర్ పేపర్ మిల్స్ (స్పర్శ సోషల్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో సర్పంచ్ సంతార్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ బాను ప్రకాష్ (ఎస్పీయం వైద్యులు), సిబ్బంది, ఏఎన్ఎం పార్వతి, జ్యోతి, సుమలత, ఆశా వర్కర్లు డి.లక్ష్మి, అంగన్‌వాడీ ఏడబ్యూటి, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచింతంగా మందులు పంపిణి చేశారు. ఎస్పీయం యూనిట్ హెడ్ ఏకె మిశ్రా,ఎంఎస్ గిరి, జీఎం (ఐఆర్‌అండ్‌హెచ్‌ఆర్), నాగరాజు (హెచ్‌ఆర్) వైద్య శిబిరాన్ని సందిర్శంచి ప్రజల సమస్యలు తెలుపుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ఇందారపు రాజేశ్వర్‌రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి విలాస్, ఎస్పీయం వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## నేరడిగొండ గడ్డ స్మగ్లర్లకు అడ్డ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని బోరిగామ అడవి ప్రాంతం స్మగ్లర్లకు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఆనందంగా కొనసాగిస్తున్నారు. స్మగ్లర్లక నేరడిగొం మండలం అడ్డగా మారింది. స్మగ్లర్లకు ఎటువంటి ఇబ్బంది కానీ, అడ్డంకులు కానీ లేకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. స్మగ్లర్లు అడవిని అంతం చేసేంతమటుకు వదిలేదే లేదు అనే విధంగా అడవి ప్రాంతాలు రోజురోజుకీ అంతమవుతున్నాయి. ఫారెస్ట్ అధికారులు ప్రెస్‌మీట్ పెట్టి చెప్పిన విధంగా ఏమీ జరగడం లేదు. అధికారులు చెప్పిన దానికన్నా అధిక మోతాదులో టేకు దుండలని మూడు ట్రాక్టర్లు తరలిస్తున్నారు. అధికారుల కణ చూపు మేరలోని స్మగ్లర్ల కథనం అని మండల వాసులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అడవి ప్రాంతాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మహాసభలను విజయవంతం చేయండి

ఉట్నూర్,ప్రభాతవార్త:

ఫిబ్రవరి 11,12 తేదీలలో ఉట్నూర్‌లో నిర్వహించే ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డీఎస్ఓ ఉమ్మడి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డీఎస్ఓ రాష్ట్ర కమిటీ సభ్యులు నేతావత్ రవీందర్ అన్నారు.గురువారం ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డీఎస్ఓ జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డీఎస్ఓ జిల్లా నాయకులు నేతావత్ జైల్‌సింగ్, రాథోడ్ రాహుల్, రాథోడ్ మహేశ్, ఇంద్రాల శ్రీహరి శ్రీకృష్ణ, అందరే రాజేశం, సాయి, అనిల్ పాల్గొన్నారు.

## సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంచి సామాన్యులన తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకురాలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి చేసిందెమి లేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ త్వరలో జాతీయ రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించనుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, ఆత్మ డివిజన్ చైర్మన్ జిట్ట రమేశ్, జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ పరమేశ్వర్, నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## 27,28 లలో 13వ బెటాలియన్‌లో పాత సామాగ్రి వేలం

హాజీపూర్, ప్రభాతవార్త:

మండలంలోని గుడిపేట 13వ బెటాలియన్‌లో పాత టెంట్లు, షామియానా, కార్పెట్స్, పాత కూర్చీలను ఈ నెల 27, 28వ తేదీలలో వేలం వేస్తున్నట్లు కమాండెంట్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందేహాలుంటే 8712657515 నెంబర్‌కు సంప్రదించగలరు అని తెలిపారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే దివాకర్ రావు**

హాజీపూర్, ప్రభాతవార్త

తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. గురువారం నియోజకవర్గంలోని హాజీపూర్ మండలం దొనబండలో రెండో విడుత కంటి వెలుగు పరీక్ష శిభిరాన్ని ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్, ఎంపిడీవో, వైస్ ఎంపీపీతో కలిసి ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రాహుల్ కంటి వెలుగు శిభిరాన్ని సందర్శించి క్రమ పద్దతిలో సౌకర్యాలను ఏర్పాటు చేయకపోవడంపై కంటి వెలుగు సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటి పరీక్షకు వస్తున్న వారికి ఎటువంటి అసౌకర్యాం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సర్పంచ్, కార్యదర్శ ని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు కంటి వెలుగు కేంద్రాలను తనిఖీ చేస్తూ రెండో విడుత కంటి వెటుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ కంటి వెలుగు కార్యక్రమం 100 రోజుల పాటు కొనసాగుతుందని ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అనంతరన ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సంద ర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాతన్మంగా నిర్వహి స్తున్న కంటి వెలుగు కా ర్యక్రమం ప్రతి ఇంట్లో వెలుగులు నింపు తుంద న్నారు, తెలంగాణ రా ష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందిం చాలనే సంక ల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప నిచే న్తుంద న్నారు. సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అన్ని పథకాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రల ప్రజలను ఆ క ర్షి న న్తు న్నా య ంని




బుధవారం ఖమ్మంకు వచ్చిన ఢీల్లీ సీఎం కేజ్రీవాల్, కేరళ సీఎం అలాగే అఖిలేష్ యాదవ్ వంటి నేతలు కంటి వెలుగు పథకం ప్రారంభం సందర్భంగా సీఎం కేసీఆర్ దూర దృష్టిని మనస్పూర్తిగా అభినందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ ప్రజలు కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటు న్నారుని వెల్ల డించారు. కంటి చూపు లేమితో బాధపడే వారి జీవితంలో ఈ కార్యక్రమం వెలుగు నింపు తుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎంపీపీ మందపల్లి స్వర్ణలతశ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో దశ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కంటి సమస్యలు ఉన్నవారు శిబిరంలో పరీక్షలు చేయించుకుంటే కంటి అద్దాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. 60 ఏళ్లలోపు ఏ ప్రభుత్వం చేయని పని ఈ రోజు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఉచిత పథకాలను అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగం, ఎంపిడిఓ మహ్మద్ అబ్దుల్ హై, మండల ప్రత్యేక అధికారి రవీందర్, మండల వైద్యాధికారిని లహరి, సర్పంచ్ జాడి సత్యం, వైస్ ఎంపీపీ బెతు రమాదేవి-రవి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పుస్కూరీ శ్రీనివాస్ రావు, జేడ్పి కో ఆప్షన్ నయీం పాషా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాధవరపు జీవన్ రావు, యూత్ అధ్యక్షులు దొమ్మటి బాపు, ఉపాధ్యక్షులు కోఠి, సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్, నాయకులు మల్రాజ్ సునీల్ రావు, కోట చిన్న సత్యగౌడ్, దొమ్మటి సత్తయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

మంచిర్యాల టౌన్, ప్రభాతవార్త:

పోలీస్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని నిబంధనలను తెలంగాణలో అమలు చేస్తూ, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని, నిరుద్యోగ యువకుల పట్ల నిర్ధ్యంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. రన్నింగ్



ఈవెంట్లలో క్వాలిఫై అయిన అభ్యర్థులందరికి ఉద్యోగాలు కల్పించాలని, లేని పక్షంలో యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల సంపత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమల రావు, మంచిర్యాల నియో జకవర్గ అధ్యక్షుడు సల్ల మహేష్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముదు మడుగుల మహేందర్, చె న్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణ, నరేష్, మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ రత్నం ప్రదీప్, మంచిర్యాల అసెంబ్లి జనరల్ సెక్రటరీ రంగు అజయ్ గౌడ్, మంచి ర్యాల పట్టణ అధ్యక్షులు పవన్, ఠాకూర్ చింటు సింగ్, సన్నీ, పి.రాకేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

బెల్లంపల్లి, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు గురువారం రోజున బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత-శ్రీధర్ 18వ వార్డు శిశు మందిర్ స్కూల్ కంటి వెలుగు సెంటర్‌ను ప్రారంభించారు. వైస్‌చైర్మన్ బత్తుల సుదర్శన్ 1వ వార్డు కన్నాల బస్తీ గవర్నమెంట్ పాఠశాల కంటి వెలుగు సెంటర్‌ను ప్రారంభించారు. కావున బెల్లంపల్లి పట్టణ ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ జక్కుల శ్వేత,శ్రీధర్, వైస్‌చైర్మన్ బత్తుల సుదర్శన్, మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, 1వ వార్డు కౌన్సిలర్ సూరం సంగీత, 18వ వార్డు కౌన్సిలర్ గురుండ్ల లక్ష్మీ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, డీప్యూటీ డి.ఎమ్ అండ్ హెచ్.ఓ విజయ పూర్ణిమ, వైద్యులు సౌజన్య, అలేఖ్య, మెడికల్ సిబ్బంది సెంటర్ సూపర్‌వైజర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లిలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త:

కన్నెపల్లి మండల కేంద్రంలో ఈ నెల 19 నుండి ఫిబ్రవరి 3వరకు జరిగే రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన కన్నెపల్లి మండల జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ కన్నెపల్లి సర్పంచ్ పుల్లూరి సురేఖ తదుపరి జడ్పీటీసీ సత్యనారాయణ మాట్లాడుతూ కంటి వెలుగు లాంటి కార్యక్రమం దేశంలోనే ఎక్కడా లేదని, కంటి వైద్యం కోసం ఏ ఒక్కరు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయనవసరం లేకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్టవ్యాప్తంగా ఎంతోమంది కంటి జబ్బుల బారిన పడుతున్నారుని, వృద్దులకు కంటి పరీక్షలు చాలా అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి స్పంచ్ పుల్లూరి సురేఖ, మండల తహసీల్దార్ రామచందర్ రావు, ఎంపీడీవో రాధకిషన్, ఎంపీటిసీ భారతి, ఎస్ఐ సురేష్ వర్మ, ఆశ వర్కర్లు, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల వార్త



## శాంతిఖని గనిని పర్యవేక్షించిన మందమర్రి ఏరియా జీఎం శ్రీనివాస్

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



బెల్లంపల్లిలోని శాంతిఖని భూగర్భ గనిలో మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ గురువారం రోజున పర్యటించారు. భూగర్భ గనిలో నడుస్తున్న బోల్టర్ మైనర్ పని స్థలాలను పర్యవేక్షించి, బోల్టర్ మైనర్ భవిష్యత్ కార్యాచరణపై గని అధికారులకు పలు సూచనలు చేసారు. అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి కొరకు ప్రతి ఒక్కరు రక్షణ చర్యలు పాటిస్తూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి విజయ్‌ప్రసాద్, యాక్టింగ్ మేనేజర్ రాజు, ఫిట్ ఇంజనీర్ రాంబాబు, బీఎం ఇంచార్జి ముస్తాఫా, అధికారులు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. గురువారం నస్పూర్ పట్టణంలోని మనోరంజన్ సముదాయ్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, కంటి పరీక్షల తీరును పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, బంగారు తెలంగాణ దిశగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కంటి వెలుగు కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్లు బేర సత్యనారాయణ, మర్రి రాజమౌళి, పూదరి కుమార్, బండి పద్మ, లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు చెల్ల విక్రమ్, అహ్మద్, రఫిక్ ఖాన్, పెంచాల వేణు, మేడం తిరుపతి, డాక్టర్ అనిత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం సభను జయప్రదం చేయండి

బెల్లంపల్లి, ప్రభాతవార్త:

కన్నెపల్లి మండలం పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం రోజున నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం గోడ ప్రతులను విడుదల చేయడం జరిగింది. అనంతరం నేతకాని సంఘం నాయకులు తాళ్లపల్లి రాజలింగు మాట్లాడుతూ ఈ నెల 22 ఆదివారం లక్ష్మీ నరసింహ గార్డెన్, ఎన్.టి.పి.సి రామగుండంలో జరుగు నేతకాని మహా ఆత్మీయ సమ్మేళనం సభకు నేతకాని ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని విజమవంతం చేయాలని అన్నారు. ఇట్టి సభకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు బోర్లకుంట వెంకటేష్ నేత, బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య హాజరు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు కామెర శంకర్, కార్యదర్శి దుర్గం విఠల్, నాయకులు నాగలక్ష్మీ, రమ్య, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమం

**- గ్రామాలు, పట్టణాల్లో కంటివెలుగు శిబిరాలను ప్రారంభించిన మంత్రి అల్లోల**

**- పాల్గొన్న కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు, అధికారులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





పలు గ్రామాలు, పట్టణాల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం రోజు లాంఛనంగా కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు. అలాగే మంత్రి తోపాటు జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీలతో కలిసి గొల్లపేట్, ద్యాగవాడ, కురా న్నపేట్, బంగల్‌పేట్, లక్ష్మణ చాందలలో కంటివెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వి నియోగం చేసుకోవాలని, అన్ని అవయవాలలో కంటిచూపు ఎంతో ప్రధానమైందని అన్నారు. దానిని నిర్లక్ష్యం చేయకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని అన్నారు. అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమంను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు సమిష్టిగా పనిచేసి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సిడిఎంఎ సత్యనారాయణ జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీతో కలిసి లక్ష్మణచాంద, తోటిగూడ, బంగల్‌పేట్‌లలో ఏర్పాటుచేసిన శిబిరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :



అంధత్వంతో ఏ ఒక్కరూ బాధపడొద్దనే ఆలోచనతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంత్రి అల్లోల లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మంత్రి కంటి పరీక్షలు చేస్తున్నవిధానం గురించి అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు శిబిరాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్ల అద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించడం జరుగుతుందని వివరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సంబంధిత అన్నిశాఖల అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం జరిపి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరికి కరపత్రాల ద్వారా కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. వైద్య శిబిరానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, కంటి వెలుగు జిల్లా పరిశీలకులు సత్యనారాయణ, ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, జడ్పీటిసి ఓస రాజేశ్వర్, స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి, జడ్పీ సీఈవో సుధీర్, డిఎం హెచ్ఓ ధన్‌రాజ్, వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, ఎంపిడివో మోహన్, తహసిల్దార్ కవిత రెడ్డి, వైద్యులు శ్రీకాంత్, సురేష్, డిఎస్‌పి జీవన్‌రెడ్డి, సిఐ రాంనర్సింహారెడ్డి, ఎస్సై రాహుల్ గైక్వాడ్, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

### పాఠశాల అదనపు నూతన భవన నిర్మాణానికి భూమిపూజ

మండల కేంద్రంలో 89 లక్షల రూపాయలతో నిర్మించతలపెట్టిన అదనపు నూతన పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర విద్య, వ్యవస్థ నూతన పొంతలు తొక్కుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటి చైర్మెన్ సమ్మెట దశరథ్, ప్రజాప్రతినిధులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త :



ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట లభించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాలలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ సముదాయ పనులను సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, రోడ్డు భవనాల శాఖ ఈఈ పెద్దన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోఅన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలకు అవసరమై ప్రభుత్వ సేవలు వేగవంతంగా అందుతాయని తెలిపారు. పనుల నిమిత్తం కలెక్టరేట్ భవనానికి వచ్చిన ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరనం అందించే విధంగా భవన ఆవరణలో పూలు, పండ్ల మొక్కలను నాటి సంరక్షించే విదంగా చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ పోటీలు

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కర్జెల్లి గ్రామంలో శివాజి కమిటి ఆధ్వర్యంలో గత నెల 29న ప్రారంభమైన క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. విన్నర్‌గా కుకుడ జట్టు, రన్నర్‌గా కర్జవెల్లి జట్టు నిలిచాయి. విజేతలకు మొదటి బహుమతి రూ. 30 వేలు, రెండవ బహుమతి రూ. 20 వేల నగదుతో పాటు జ్ఞాపికలను ఎంపిపి డుబ్బుల నానయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ డోకె రాజన్న, సర్పంచ్ చౌదరి నానయ్య, ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తోంబ్రె శ్రీనివాస్, నాయకులు చౌదరి గంగన్న, చౌదరి నారాయణ, జునుగారి సత్యనారాయణ, పూజారి భీమయ్య, కమిటి సభ్యులు, గ్రామస్థుల పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ఘనంగా మహారాణా ప్రతాప్ వర్ధంతి వేడుకలు



నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

దేశం, ఆత్మగౌరవం కోసం మొఘలులతో పోరాడిన మహనీయుడు మహారాణా ప్రతాప్ సింగ్ అని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని రాజ్‌పుత్ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం మహారాణా ప్రతాప్‌సింగ్ 426వ వర్ధంతి వేడుకలను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ధర్మసాగర్ మినీ ట్యాంక్‌బండ్‌పై గల ఆయన విగ్రహం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో మహనీయుని విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఘాట్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌పుత్ సంఘ అధ్యక్షులు ఠాకూర్ లక్ష్మణ్‌సింగ్, డాక్టర్ కృష్ణంరాజు, జగడం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ విజన్ సేవలు అత్యున్నతమైనవి

**- జిల్లా విద్యాధికారి డా.రవీంధర్‌రెడ్డి**

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :




మండలంలోని కేజీబీవీ విద్యాలయంలో ఏర్పాటుచేసిన వరల్డ్ విజయ్ స్వచ్ఛంద సంస్థ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఐకాన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ స్వచ్ఛంద సంస్థ మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ లక్ష్మణచాంద 300 మంది విద్యార్థులకు 50 వేల రూపాయల విలువచేసే ఐకాన్ స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, జడ్పీటిసి ఓస రాజేశ్వర్, మండల విద్యాధికారి మధుసూదన్, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ నవిత, వరల్డ్ విజన్ కో ఆర్డినేటర్ బ్రాహ్మణ్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

ముధోల్, ప్రభాతవార్త :

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ హుండీ కానుకలను గురువారం రోజు అధికారులు లెక్కించారు. హుండీల ద్వారా నగదు రూపంలో 53,24,420 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో విజయరామారావు తెలిపారు. ఇందులో మిశ్రమ బంగారం 102 గ్రాములు, మిశ్రమ వెండి 4 కిలోల 60 గ్రాములు, విదేశీ కరెన్సీ నోట్లు 18 డాలర్లు వచ్చినట్లు పేర్కొన్నారు. 51 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంతో పేదల కళ్ళల్లో కాంతి




- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి, ప్రభాతవార్త :** కంటి సమస్యతో బాధపడుతున్న వారికి సమస్యల్ని తొలగించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని కంటి వెలుగు కార్యక్రమంతో పేదల కళ్ళల్లో కాంతి ఏర్పడుతుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో బ్రాహ్మణ సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేశం మొత్తంలో కంటి సమస్యలపై అధ్యయనం జరుగగా 50 శాతం మంది కంటి సమస్యతో బాధపడుతూ అది నివారించదగ్గదైనప్పటికీ వైద్యం చేసుకోలేక ఇబ బ్బందులు పడుతున్నారని ఇట్టి అధ్యయనానికి సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్ వివరాలు సేకరించి కంటి సమస్యతో బాధపడుతున్న వారి సమస్యలు పరిష్కరించాలని ఒక స్ఫూర్తిగా రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. 18 ఏళ్ల పైబడిన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అవసరం ఉన్న వారికి మందులు, సైట్ సమస్యతో ఇబ్బందిపడుతున్న వారికి కళ్లజోడులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కంటి వెలుగు మొదటి విడత కార్యక్రమంలో రాష్ట్రంలో 54 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కళ్లజోడ్లను పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో 34 బృందాల ద్వారా వంద పనిదినాల్లో ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఇట్టి శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రారంభించినా ప్రజల సంక్షేమం కోసమే ప్రారంభిస్తుందని కంటి వెలుగు కార్యక్రమం దేశంలో ఏ రాష్టంలో కూడా ప్రవేశపెట్టలేదని, ఇట్టి కార్యక్రమం దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఎప్పుడు శిబిరాలు నిర్వహిస్తారో తెలుసుకొని శిబిరాలు నిర్వహించిన రోజు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మకరంద్, జిల్లా వైద్యాధికారి శ్రీధర్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, ఏఎంసి చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, మున్సిపల్ కమిషనర్ రమేష్, టిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జంతు సంరక్షణ పక్షోత్సవాలు కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జంతు సంక్షేమ అవగాహన పక్షోత్సవాలు తేది 16 నుండి 31 జనవరి వరకు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి తెలిపారు. ఈ సందర్భంగా జంతు సంక్షేమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంతు సంరక్షణ కోసం ప్రతి పౌరుడు సహకరించవలెనని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని, ప్రతి పౌరుడు కూడా జంతు హింస చేయరాదు అని వాటి పట్ల కరుణతో ఉండి వాటిని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా.టి గోపాలకృష్ణమూర్తి, సహాయ సంచాలకులు డా.బి.నరేష్, డా.శ్రీనివాస్, డా.రాజేంధర్‌రెడ్డి, డా.మనీషా, అశోక్‌కుమార్, నాగేంధర్ రెడ్డి పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్‌ను కలిసిని ఆర్జీ I జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను పెద్దపల్లి కలెక్టరేట్‌లో సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ గురువారం కలిశారు. జిడికె 11వ గని పురోగతి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం లేకుండా చందనాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీని ఖాళ చేయించడంపై కలెక్టర్‌తో జిఎం చర్చించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు, అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మినారాయణ, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, ఎస్టేట్స్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ తెలిపారు. గురువారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ప్రధాన, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల్లో ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేలా బస్తి దవాఖానాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇప్పటి వరకు నాలుగు బస్తీ దవాఖానాలను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దృష్టి లోపంతో ఎవరు ఇబ్బందులు ఎదుర్కొకుండా రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, సాధవేణి శ్రీనివాస్, అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి



- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కమాన్‌పూర్ మండల హెడ్ క్వార్ట్రలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమాన్‌పూర్ మండల హెడ్ క్వార్టర్‌లోని గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రణాళికబద్ధంగా ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేయాలని, ప్రిస్క్రిప్షన్ కళ్లదాలు అవసరమైన వివరాలు యాప్‌లో నమోదు చేసి ఇంటి వద్దకు కళ్లదాలు వస్తాయని వారికి చెప్పి పంపాలని కలెక్టర్ సూచించారు. మండల హెడ్ క్వార్టర్‌లో ఉన్న 8289 మంది జనాభా కోసం జనవరి 19 నుంచి ఫిబ్రవరి 27 వరకు 27 రోజుల పాటు కంటి వెలుగు క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, గ్రమంలో ప్రతీ రోజూ ఏ ప్రాంతం వారు క్యాంపుకు హాజరు కావాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, ప్రజలకు అందించే ఆహ్వాన పత్రికలో సదరు వివరాలు తెలియజేయాలని, ప్రజలు, అధికారులు సూచించి సమయంలో వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట కమాన్‌పూర్ మండల ప్రత్యేకాధికారి, డిడబ్ల్యూఓ రౌఫ్ ఖాన్, ఎంపిడిఓ విజయ్ కుమార్, తహశీల్దార్ దత్తు ప్రసాద్ తదితరులున్నారు.

# కంటి పరీక్షలను చేయించుకొని కళ్లను సురక్షితంగా ఉంచుకోవాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- 34 వైద్య బృందాలతో 100 పని దినాలలో కంటి వెలుగు నిర్వహణ
- దేశంలో ఇతర రాష్ట్రాలకు కంటి వెలుగు ఆదర్శంగా నిలుస్తుంది
- ఐటిఐ కళాశాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రజలంతా కంటి పరీక్షలు చేయించుకొని, అవసరమైన వారు కళ్లద్దాలు తీసుకొని కళ్లను సురక్షితంగా ఉంచుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం స్థానిక ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కంటి వెలుగు అనగానే కంటి చూపు పరీక్ష అనే తేలిక భావం ఉంటుందని, కానీ ప్రతీ మనిషికి కంటి చూపు చాలా అవసరం అనే విషయాన్ని గుర్తించాలని, నివారించదగ్గ అంధత్వాన్ని మనం పరీక్షలు చేసుకొని వెంటనే నివారించుకోవాలని, గతంలో కంటి పరీక్షలను లయన్స్ క్లబ్, ఎల్ఐసి, ఇతర ఎన్‌జీవో సంస్థలు అప్పుడప్పుడు అక్కడక్కడ చేపట్టే వారని తెలిపారు. కంటి వెలుగు మొదటి విడత బ్రహ్మాండగా జరిగిందని, ఆనాడే దాదాపు కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, వాళ్లకు కావాల్సిన మందులు, కంటి అద్దాలను పూర్తి స్థాయిలో అందించినటువంటి ప్రభుత్వం ఈ దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రమని అన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా లక్షలాది మందికి కంటి చూపు సమస్యలు నివారించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనని చేయాలని మంత్రి సూచించారు. 34 వైద్య బృందాల ద్వారా 100 పని దినాలలో ప్రతీ గ్రామంలో, మున్సిపల్ వార్డు పరిధిలో కంటి వెలుగు శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, అధికారులు సూచించిన విధంగా సకాలంలో హాజరై తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దేశంలో ఇతర రాష్ట్రాలకు కంటి వెలుగు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 34 వైద్య బృందాల ద్వారా జనవరి 19 నుంచి కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేసి 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి ఉచితంగా కంటి పీరక్షలు చేయడంతోపాటుగా, అవసరమైన వారికి కంటి అద్దాలను అందించే బృహత్తర పథకం కంటి వెలుగని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడారు. అనంతరం మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కంటి పరీక్షలు చేసుకున్న వారిలో అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, జడ్పిటిసి రాంమూర్తి, ఎంపిపి స్రవంతి, కౌన్సెలర్ హనుమంతు, బిక్షపతి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రత్యేకాధికారి డిఎఫ్ఓ శివయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైద్యులు డాక్టర్ టి.కీర్తన, అప్టోమెట్రిస్ట్ ముప్పు అఖిల, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.



